APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 29-01-2025 | సంపుటి : 15 | సంచిక : 195 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి




రక్షణతో విధులు నిర్వహించాలి

2లో



వీళ్ల కంటపడితే వాహనాలే మాయం

2లో



# పదేళ్లు నేనే సీఎం!

- సీఎం సీటుపై రేవంత్‌ది కాన్ఫిడెన్సా?స్ట్రాటజీనా?
- నేనే రాజు!నేనే మంత్రి! ఇదో సినిమా టైటిల్? ఇదేలైన్ ఫాలోలో రేవంత్?
- కాంగ్రెస్ అధిష్టానం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేనమ్మకమా!
- కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో కొత్త చర్చకు దారి తీసిన రేవంత్ వ్యాఖ్యలు?
- జీర్ణించుకోలేక పోతున్న కాంగ్రెస్ సీనియర్లు?

**చెన్నూరి అన్వేషి, నీలగిరివార్త ప్రత్యేకం :**
నేనే రాజు!నేనే మంత్రి! ఇదో సినిమా టైటిల్ అయినప్పటికీ సీఎం రేవంత్ కూడా ఇదేలైన్‌ను ఫాలో అవుతున్న నేపథ్యం. పదేళ్ల వరకు తానే ముఖ్యమంత్రినని టెన్ ఇయర్స్ వరకు కాంగ్రెస్ పార్టీనే పవర్ లో ఉంటుందని చెప్పుకొస్తున్నారు.

**రేవంత్ కామెంట్స్‌పై చిర్రుబుర్రులాడే మంత్రుల మనోగతం ప్రశ్నార్థకం?**

సీఎం రేవంత్ చేస్తున్న ఈ వ్యాఖ్యల వెనుక మర్మమేంటన్నది హాట్ టాపిక్ గా మారింది. రేవంత్ కాన్ఫిడెన్స్ వెనుక తనపై తనకున్న నమ్మకమా? కాంగ్రెస్ పార్టీలో ఎదురే లేదనే ధైర్యమా? రేవంత్ కామెంట్స్‌పై

మిగతా 2వ పేజీలో...





# దమ్ముంటే క్లాక్‌టవర్ వద్దకు రా!

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కేటీఆర్ సవాల్

- జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు కాంగ్రెస్‌దే బాధ్యత
- కాంగ్రెస్ నేతలను నిలదీయండి
- ప్రజలకు కేటీఆర్ పిలుపు
- నల్లగొండలో బీఆర్ఎస్ రైతు మహాధర్నా
- భారీ సంఖ్యలో తరలివచ్చిన రైతులు, ప్రజలు
- విజయోత్సవ ఊరేగింపులా ఉందని వ్యాఖ్య
- ధర్నాకు వచ్చిన వారికి కృతజ్ఞతలు వెల్లడి

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ పార్టీ రైతు మహాధర్నా విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రం వరిసాగులో నంబర్ వన్ స్థాయికి చేరుకున్నదంటే అది సీఎం కేసీఆర్ నాయకత్వంలో సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడాల్సి వచ్చిందని, చెప్పిన సమయానికి రైతు భరోసా ఇవ్వడంలో ఆ పార్టీ విఫలమైందని విమర్శించారు. ఇక నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆరోపించారు. వారి పాలనలో రైతుల కష్టాలకు సంబంధించి సరైన చర్యలు తీసుకోలేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు భరోసా ఇవ్వదని ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ పార్టీ స్పష్టంగా చెప్పిందని ఆయన గుర్తు చేశారు. నాట్లప్పుడు కాదు. ఓట్లప్పుడే రైతు భరోసా పడుతుందని కాంగ్రెస్ విధానాన్ని విమర్శించారు. నల్లగొండ జిల్లా అభివృద్ధి గురించి చర్చకు దమ్ముంటే కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్లాక్ టవర్ వద్దకు రావాలని కేటీఆర్ సవాల్ విసిరారు. రైతుల సంక్షేమానికి సంబంధించి ప్రశ్నించాలంటే కాంగ్రెస్ నేతలను నిలదీయాలని నల్లగొండ ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ మహాధర్నాకు అనుమతి ఇచ్చినందుకు హైకోర్టుకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఇక భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ పార్టీనే రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతుందని, సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ధర్నా రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం మాత్రమే కాకుండా, రైతుల కోసం తాము ఎంతగానో పనిచేస్తున్నామనే సందేశాన్ని ప్రజలకు అందించడమేనని కేటీఆర్ స్పష్టంచేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు సభ విజయవంతమవడంపై నల్లగొండ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

**విజయోత్సవ సభలా...**

మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో అన్ని విధాలుగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నల్లగొండ జిల్లాలో రైతు ధర్నాలో పాల్గొన్న తర్వాత ఆయన మీడియా తో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలకుల పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలనలో

మిగతా 2వ పేజీలో...



# థియేటర్లకు హైకోర్టు షాక్

- 16 ఏళ్ల లోపు పిల్లలకు టైమింగ్స్
- ఉదయం 11 తరవాత..రాత్రి 11 లోపు మాత్రమే అనుమతి

**హైదరాబాద్- నీలగిరివార్త :**
పుష్ప 2' సినిమా ప్రీమియర్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన అనంతరం తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పును తెలంగాణ ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకుని ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచుకోవడాలు వంటి వెసులుబాటు ఉండదని స్పష్టంగా ప్రకటించింది. సంక్రాంతికి వచ్చిన 'గేమ్ చేంజర్' సినిమాకు టికెట్ల ధరను పెంచుకునే వెసులుబాటు కల్పించినా.. కోర్టు కలగజేసుకోవడంతో.. వెంటనే టికెట్ల ధరలను

మిగతా 2వ పేజీలో...

# ఏపీలోజూన్‌లోపు నామినేటెడ్ పోస్టుల భర్తీ

- పార్టీకోసం కష్టపడ్డ వారికే పదవులు
- పదవులు పొందిన వారి పనితీరు పరిశీలన
- క్షేత్రస్థాయిలో పనిచేసిన వారినే ప్రోత్సహించాలి
- పార్టీ నేతలతో టెలి కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు

**అమరావతి- నీలగిరివార్త :**
జూన్ లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారికంటే.. ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చి చెప్పారు. 214 మార్కెట్ కమిటీలు, 1100 ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేసా-



_మన్నారు. పార్టీ ముఖ్య నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, పార్టీ ఇన్‌ఛార్జ్‌లతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదవి పొందిన వాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని తెలిపారు. దాని ఆధారంగా

మిగతా 2వ పేజీలో...



# ముందు మా చుట్టాలకే రైతు భరోసా!

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి కొత్తకొత్త ముచ్చట్లు
- బహిరంగ సభల్లోనే గుట్టు బహిర్గతం
- మంత్రులు కూడా అంతేనని వెల్లడి

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
ముందు మా చుట్టాలున్న గ్రామానికి రైతుభరోసా ఇవ్వమని అధికారులకు నేనే చెప్పానన్నారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి. మం త్రులు, ఎమ్మెల్యే ల సొంత గ్రామాలు, చుట్టాలు ఉన్న గ్రామాలకు మా-త్రమే రైతు భరోసా నిధులు విడుదల చేయాలన్నారు. మండలానికి ఒక గ్రామం చొప్పున రైతు భరోసా నిధులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించగా రాత్రికి రాత్రే లిస్ట్ కావాలి

మిగతా 2వ పేజీలో...

# ఎకో టూరిజం అభివృద్ధికి కృషి



- టెంపుల్ టూరిజం పట్ల నిర్లక్ష్యం వహించారు
- ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలే ప్రోత్సహిస్తాం
- ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఇది సినిమా షూటింగ్‌లకు అద్భుతమని చెప్పిన నటుడు చిరంజీవి



**రంగారెడ్డి- నీలగిరివార్త :**
ప్రకృతి రమణీయతకు మారుపేరుగా తెలంగాణను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఉన్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏటా కోటి మొక్కలు నాటాలన్న లక్ష్యంతో ఉన్నామని అన్నారు. తెలంగాణను ప్రకృతివనంగా మార్చాల్సి ఉంది. తల్లి పేరిట విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించే విధానం తీసుకొస్తాం. త్వరలో విధివిధానాలు ఖరారుచేస్తాంఅని సీఎం అన్నారు. రంగారెడ్డి జిల్లా పొద్దుటూరులో ప్రపంచస్థాయి ఎకో ఫ్రెండ్లీ ఎక్స్‌పీరియం పార్కును సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రముఖ సినీనటుడు చిరంజీవి, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో 150 ఎకరాల్లో ఈ పార్కును తీర్చిదిద్దారు. దీనిలో 25వేల జాతుల మొక్కలు ఉన్నాయి. 85 దేశాల నుంచి దిగుమతి చేసుకున్న అరుదైన వృక్షాలు, చెట్లు ఉన్నాయి. ఎక్స్‌పీరియం పార్కులో రూ.లక్ష నుంచి రూ. 3. 5కోట్ల విలువ చేసే అరుదైన వృక్షాలను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే పలు వృక్షాలను సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కొనుగోలు చేశారు. రాందేవ్‌రావ్ ఆరున్నరేళ్ల పాటు శ్రమించి ఎక్స్ పీరియంను తీర్చిదిద్దారు. దీనిలో వివిధ ఆకృతుల్లో రాక్ గార్డెన్‌ను సిద్ధం చేశారు. 1500 మంది కూర్చునేలా యాంఫీ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. రూ. 150 కోట్ల విలువైన మొక్కలు, చెట్లు, వృక్షాలు కలిగిన ఏకైక పర్యాటక ప్రాంతంగా ఇది నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. 'అటవీ ప్రాంతాల సందర్శనకు మధ్యప్రదేశ్, ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి. మందిరాల దర్శనాల కోసం తమిళనాడు, ఇతర ప్రాంతాలకు వెళ్తున్నాం. అన్ని సహజ వనరులు ఉన్న తెలంగాణపై గత ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదన్నారు. ఎకో టూరిజంపై ఇటీవలే

మిగతా 2వ పేజీలో...



# ప్రారంభమైన నాగోబా జాతర...

- ఫిబ్రవరి 4 వరకు వేడుకలు
- 600 మంది పోలీసులు, 100 సీసీ కెమెరాల ఏర్పాటు

**ఆదిలాబాద్ - నీలగిరివార్త :**
ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కెస్లాపూర్‌లో మెస్రం వంశీయులు మంగళవారం నాగోబా జాతర పూజలను ప్రారంభించారు. గంగా జలాన్ని, ఆలయ ప్రాంగణంలోని మురాడి వద్దకు మెస్రం వంశీయులు తీసుకొచ్చారు. గ్రామంలోని పాత ఆలయం నుంచి నాగోబా విగ్రహాన్ని ఊరేగింపుగా గర్భగుడిలో భద్రపరిచారు. అనంతరం ఆలయ సమీపంలోని కోనేరు నుంచి మట్టి కుండల్లో నీటిని తీసుకువచ్చి పుట్టలు చేస్తారు. అర్ధరాత్రి 11:30 సమ-యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జాతర ప్రారంభం కానుంది. పూజా కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు మెస్రం వంశీయులు పాల్గొంటారు. ఐదు రోజులపాటు జరిగే జాతరలో తెలుగు రాష్ట్రాల నుంచి కాక మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిషా రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరవుతారు.

సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వనమే ఆలంబనగా అత్యంత నియమ నిష్టలతో ఆదివాసీలందరూ జరుపుకునే వేడుక నాగోబా జాతర అని, గిరిజన సోదర, సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు అంటూ పేర్కొన్నారు. పుష్య అమావాస్య నాడు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో అంబరాన్నంటే ఈ ఆదివాసీ సంబురం తెలంగాణ సాంస్కృతిక వైభవమని పేర్కొన్నారు. దేశంలో రెండో అతిపెద్ద ఆదివాసీ వేడుకలో ఆధ్యాత్మిక వెలుగులు నింపే ఆదిశేషువు కరుణాకటాక్షాలు అందరిపైనా ఉండాలని ఆకాంక్షించారు. వనమే ఆలంబనగా

మిగతా 2వ పేజీలో...



## రక్షణతో విధులు నిర్వహించాలి : ఎం.దేవేందర్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**
మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం ఏరియా జి.ఎం జి.దేవేందర్, బెల్లంపల్లి రీజియన్ రక్షణ అధికారి రఘు కుమార్, ఏ.ఎస్.ఓ. రవీందర్ ఆధ్వర్యంలో సేఫ్టీ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మందమర్రి6 ఏరియాలోని అన్ని గనుల అధికారులు, వివిధ డిపార్టు మెంట్ల రక్షణ అధికారులు ఇతర ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం దేవేందర్ ఇతర ఉన్నత స్థాయి అధికారులు మాట్లాడుతూ ఎల్లప్పుడు రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలని అధికారులకు సూచించారు. పని స్థలాలను పరిశీలించిన అనంతరం విధులు నిర్వహించడం మంచిదని అన్నారు. సూపర్వైజర్లు పక్కాగా పని స్థలాలను పరిశీలించాలని తెలిపారు. గత సంవత్సరంలో జరిగిన గని ప్రమాదాల మీద యస్ యం పి మీద ప్రిపరేషన్, ప్లాన్, ఐ ఎస్ ఓ ప్రిపరేషన్, పి యం ఈ లక్ష్యల పై అలాగే పెండింగ్ సమస్యల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో యస్ ఓ టు జి యం విజయ ప్రసాద్, ఏరియాలోని అన్ని గనుల సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

## బియంఎస్ కృషి ఫలితంగా సిపిఆర్ఎంఎస్ : యాదగిరి సత్తయ్య.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** బి.యం.ఎస్ కృషి ఫలితంగా సి.పి.ఆర్.ఎం.ఎస్ సర్క్యులర్ జారి జరిగిందని బి.యం.ఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మంగళవారం ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి ఉద్యోగుల కోసం కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్ మెంట్ మెడికేర్ పథకం (సి పి ఆర్ యం యస్- ఎన్ ఈ) సభ్యత్వం పొందే అవకాశం పొడిగింపు 31.03.2025 వరకు పెంచినట్లు తెలిపారు. నాన్ ఎగ్జిక్యూటివ్ కేడర్ ఉద్యోగుల (సి పి ఆర్ యం యస్-యన్ ఈ) సవరించిందని తెలిపారు. నాన్ ఎగ్జిక్యూటివ్ కేడర్ ఉద్యోగులు, అర్హులైన మాజీ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రారంభమైన నాగోబా జాతర...

మొదటిపేజీ తరువాయి..
అత్యంత నియమ నిష్టలతో ఆదివాసీలందరూ జరుపుకునే వేడుక "నాగోబా జాతర" సందర్భంగా ముఖ్యమంత్రి గిరిజన సోదర, సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్య అమావాస్య నాడు ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో అంబరాన్నంటే ఈ ఆదివాసీ సంబురం ప్రారంభంకానుంది. గోండుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన నాగోబా జాతరను ఆదివాసీ, గిరిజనులు ఘనంగా జరుపుకుంటారు. ఈ జాతరకు తెలంగాణతోపాటు ఇతర రాష్ట్రాలను పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు. దీంతో ప్రభుత్వం సుమారు 600 మంది పోలీసులు, 100 సీసీ కెమెరాలతో పటిష్ట భద్రత ఏర్పాటు చేసింది.ప్రతి సంవత్సరం పుష్య అమావాస్య సందర్భంగా గిరిజనుల ఇలవేల్పు నాగోబా మహాపూజ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందుకోసం మెస్రం వంశీయులు నెల రోజుల ముందు నుండే ఏర్పాట్లు చేపడతారు. కాలినడకన స- ంమారు 250 కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి తీసుకువచ్చిన పవిత్ర గోదావరి జలాలలో నాగోబాకు అభిషేకం, మహాపూజ చేయడంతో ఈ ఇక్కడ జాతర మహోత్సవం ప్రారంభమవుతుంది. ఇప్పటికే నాగోబా అభిషేకానికి కావాల్సిన పవిత్ర గంగా జలాలను తీసుకొని కేస్లాపూర్ కు వచ్చిన మెస్రం వంశీయులు ఆలయ సమీపంలోని మర్రి చెట్టు వద్ద విడిది చేసి ఉన్నారు. మంగళవారం రాత్రి అక్కడి నుండి గిరిజన సంప్రదాయ దుస్తుల్లో వాయిద్యాలతో ఆలయానికి చేరుకుంటారు. అనంతరం మెస్రం వంశీయులు, కట్టోడాలు ఆలయాన్ని శుద్ధి చేస్తారు. ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లా సిరికొండలో తయారు చేయించిన కుండలను మాత్రమే గిరిజనులు ఇక్కడ పూజలకు వినియోగించడం ఆనవాయితీగా వస్తుంది.



## దమ్ముంటే క్లాక్‌టవర్ వద్దకు రా!

మొదటిపేజీ తరువాయి..
మహాత్మాగాంధీ యూనివర్సిటీ లో విద్యార్థులు గొడ్డు కారంతో అన్నం తినాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఐటీ టవర్ కళ తప్పిందని విమర్శించారు. తన రాక సందర్భంగా నల్లగొండ ప్రజల ఆదరణ చూస్తుంటే తాను రైతు ధర్నాకు వచ్చినట్లు లేదని, విజయోత్సవ ర్యాలీకి వచ్చినట్లు ఉందని అన్నారు.
కేటీఆర్ ఏమన్నారో? ఆయన మాటల్లోనే! ఇవాళ నల్లగొండ పట్టణంలో అడుగుపెట్టగానే మహాత్మాగాంధీ యూనివర్సిటీ దగ్గర మూడు,నాలుగు వందల మంది విద్యార్థులు రోడ్డు మీదికి వచ్చిండ్రు. అన్నా కేసీఆర్ పాలనలో మాకు అన్ని వసతులు ఉండేవి. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గొడ్డు కారంతో అన్నం తినే దుస్థితి వచ్చింది. ఒకసారి మీరు మా క్యాంపస్‌కు రావాలె అన్నరు. తప్పకుండా మధ్యాహ్నం రెండున్నర గంటలకు వస్త అని వాళ్లకు చెప్పి వచ్చిన. అక్కడి నుంచి బయలుదేరి ముందుకు రాంగనే కళ తప్పిన ఐటీ టవర్ కనిపించింది. వెంకటరెడ్డి వచ్చినంక అండ్ల ఎవలన్న ఉన్నరో? లేకుంటే తాగుబోతుల అడ్డా అయిందోగానీ, మొత్తానికైతే ఐటీ టవర్ కళ తప్పింది అన్నారు. అక్కడి నుంచి కొంచెం ముందుకు రాంగనే ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఇక్కడి దాకా (రైతు ధర్నా ప్రాంగణం) జనం భారీ సంఖ్యలో కనిపించారు. దాంతో నాకు ధర్నాకు వచ్చినట్టు అనిపించలే. కేసీఆర్ మళ్లీ సీఎం అయ్యిండ్రు.మళ్లీ మన ప్రభుత్వం వచ్చింది. మళ్లీ భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యిండు అనిపించింది. ఒక విజయోత్సవ ఊరేగింపు జరిగినట్లుగా ఉంది. భారీగా ధర్నాకు తరలివచ్చి పాల్గొన్న నల్లగొండ రైతు బిడ్డలకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నా అని కేటీఆర్ చెప్పారు.

# వీళ్ల కంటపడితే వాహనాలే మాయం

- రాత్రి పూటరెక్కీ పట్టపగలేమాయం
- పార్కింగ్ చేసిన వాహనాలే టార్గెట్?
- దొంగల తెలివికి పోలీసులకే షాక్?
- ఏదో చిన్న వస్తువులుకాదు భారీ వాహనాలైన లారీలే మటుమాయం!

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
పట్టణానికి చెందిన పాలడుగు రాజు తన లారీని గత నెల 24న తిప్పర్తి మార్కెట్ యార్డులో పార్కింగ్ చేశాడు. ఆ లారీని గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. దీంతో రాజు తిప్పర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి వీళ్ల కన్నుపడితే చాలు.భారీ వాహనాలైనలారీలే మటు మాయం. ఏదో చిన్న వస్తువులు అంటే అనుకోవచ్చు. కానీ భారీ వాహనాలనే మాయం చేస్తుంటారు. రాత్రిపూట రెక్కీ వేసి పట్టపగలే మాయం చేస్తుంటారు. ఈ దొంగల తెలివి చూసి పోలీసులే షాక్ తిన్నారు. జల్సాల కోసం చేసిన అప్పులను తీర్చే మార్గం లేక దొంగతనాలకు అలవాటు పడ్డారు లారీ డ్రైవర్లు. మీరు రాత్రి పూట రెక్కి వేసి పట్టపగలే లారీలను మాయం చేస్తున్నారు. ఇలా మాయం చేసిన లారీలను అమ్మేస్తుంటారు. ఈ ముఠా పోలీసుల వలకు చిక్కి కటకటాల పాలయ్యారు. నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం ఆయిటి పాముల గ్రామానికి చెందిన లారీ డ్రైవర్లు మెండె వెంకన్న, గుజ్జంటి శ్రీనివాస్, కొరుపులు సాయికుమార్, కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన కొండా సురేష్ జల్సాలకు అలవాటు పడి అప్పులు చేశారు. అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నారు. వీరందరూ కల్సి ముఠాగా ఏర్పడి తమకు అనుభవం, పరిజ్ఞానం ఉన్న లారీలపై దృష్టి పెట్టారు. కార్లలో రాత్రిపూట రెక్కీ



వేసి పార్కింగ్ చేసిన లారీలను గుర్తించేవారు. ఇలా గుర్తించిన లారీలను పట్టపగలే మాయం చేస్తున్నారు. దొంగిలించిన లారీలను నెంబర్ ప్లేట్లను మార్చి విజయవాడ ఆటోనగర్ లో విక్రయించి సొమ్ము చేసుకుంటోంది ఈ ముఠా. దీంతో అప్పులు తీర్చడంతోపాటు జల్సాలను కొనసాగిస్తున్నారు
నల్లగొండ పట్టణానికి చెందిన పాలడుగు రాజు తన లారీని గత నెల 24న తిప్పర్తి మార్కెట్ యార్డులో పార్కింగ్ చేశాడు. ఆ లారీని గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. దీంతో రాజు తిప్పర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా లారీ డ్రైవర్లు మెండె వెంకన్న, గుజ్జంటి శ్రీనివాస్, కొరుపులు సాయికుమార్, కొండా సురేష్ నంబర్ ప్లేటు లేని రెండు కార్లలో వెళ్తుండగా ఆపారు. వారిని అదుపులో తీసుకొని విచారించగా లారీల మాయం బయటపడింది. తిప్పర్తిలో లారీ చోరీ చేసిన లారీని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన అరికె రవి ద్వారా విజయవాడలోని ఆటోనగర్ హబీబ్ రెహ్మాన్ కు అమ్మేసినట్లు అంగీకరించారు. ఈ నెల 5వ తేదీన చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద పెట్రోల్ బంక్ లో పార్కింగ్ చేసిన లారీని కూడా ఈ ముఠా దొంగిలించి అమ్మేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. అదేవిధంగా గుజ్జంటి శ్రీనివాస్, మెండె వెంకన్న ఫైనాన్స్ లారీని తీసుకొని ఈఎంఐలు కట్టకుండా ఫైనాన్స్ కంపెనీలను మోసం చేసినట్లు నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి తెలిపారు. నిందితుల నుండి రెండు కార్లు, రెండు లారీలు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పరారీలో మరో ఇద్దరు లారీ దొంగలు ఉన్నారని శివరాంరెడ్డి చెప్పారు. పార్కింగ్ చేసిన లారీల విషయంలో యజమానులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# ఏపీలోజూన్‌లోపు నామినేటెడ్ పోస్టుల భర్తీ

మొదటిపేజీ తరువాయి..
మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు క్యూబ్స్ విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని వెల్లడించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై ఇందులో చర్చించారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలని తేల్చి చెప్పారు. 7 నెలల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టామన్న చంద్రబాబు ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలని స్పష్టం చేశారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని, ఈ విషయంలో వైకాపా తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాల ని నేతలకు సూచించారు. మెంబర్ షిప్ బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. అలాగే ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ వ్యవహారాలు, నేతల పనితీరు వంటి అంశాలపై వారితో చర్చించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని... కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. చరిత్రలో తిరుగులేని విజయాన్ని అందించిన ప్రజలు, కార్యకర్తల ఆశలు తీర్చేందుకు, ఆకాంక్షల మేరకు ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. 2029లో మళ్లీ గెలిచేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వద్దకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు తెలిపారు. ప్రభుత్వ పని తీరును నిరంతరం పర్యవేక్షించుకుంటూ, మెరుగుపరుచుకుంటూ పనిచేయాలని నిర్దేశిరచారు. ఏడు నెలల కాలంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టామని.. ఈ విషయాలను నిరంతరం ప్రజలకు వివరించాలని తెలిపారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన పథకాలన్నీ అమలు చేస్తామని... ఈ విషయంలో వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టాలని ఆదేశించారు. గత 5 ఏళ్లు కార్యకర్తలు తిరుగులేని పోరాటం చేశారని.. వారి కష్టం ఫలితమే మొన్నటి ఎన్నికల విజయమని చెప్పుకొచ్చారు. కార్యకర్తలను ఎప్పుడూ గౌరవించుకోవాలని... ఎన్నికలు అయిపోయాయి తాను ఎమ్మెల్యే, ఎంపి అయిపోయాను అని ఎవరూ భావించవద్దన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## థియేటర్లకు హైకోర్టు షాక్

మొదటిపేజీ తరువాయి..
తగ్గించారు. దీంతో చిన్న సినిమాలకు ఏమోగానీ.. భారీ బ్జడెట్‌తో రూపొందే సినిమాలకు మాత్రం అంతే భారీగా ఇబ్బంది నెలకొంది. ఇదిలా ఉంటే.. తాజాగా హైకోర్టు.. ఫ్యామిలీ ఆడియన్స్‌కు, థియేటర్ సినిమాలకు మరో భారీ షాక్ ఇచ్చింది. ఇకపై థియేటర్స్‌లో పిల్లలు సినిమా చూడాలంటే నిర్దిష్ట సమయంలో మాత్రమే చూడాలనేలా తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 11 గంటల్లోపు, రాత్రి 11 గంటల తరువాత 16 ఏళ్లలోపు పిల్లలను సినిమాలకు అనుమతించరాదని థియేటర్లకు హైకోర్టు తెలిపింది. 'గేమ్ ఛేంజర్' మూవీ టిక్కెట్ ధరల పెంపును, అదనపు షోలకు అనుమతించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన 4 పిటిషన్లపై విచారణ చేపట్టగా.. పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ హైకోర్టు గత ఉత్తర్వుల మేరకు బెనిఫిట్ షోకు అనుమతిస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను పునః సమీక్షించి, ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతించరాదని నిర్ణయం తీసుకుంటూ జనవరి 11న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రజా ప్రయోజనాలు, ఆరోగ్యం, రక్షణలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వకూడదనేలా నిర్ణయం తీసుకుందని తెలిపారు. అలాగే సినిమాటోగ్రఫీ నిబంధనల ప్రకారం ఉదయం 8.40లోపు, అర్ధరాత్రి 1.30 గంటల తర్వాత సిని మా లకు అనుమతించరాదని పేర్కొన్నారు. ముఖ్యంగా మైనర్లను అనుమతిం చరాదని, లేని పక్షంలో అది వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రస్తుతం మల్టీప్లెక్స్ థియేటర్లలో చివరి షో అర్ధరాత్రి 1.30 గంటల వరకు నడుస్తుందని, ఇందులో మైనర్ల ప్రవేశానికి ఎలాంటి నియంత్రణలు లేవని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా, 'పుష్ప 2' బెనిఫిట్ షో సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడ్డాడని.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని సూచించారు.



## ఎకో టూరిజం అభివృద్ధికి కృషి

మొదటిపేజీ తరువాయి..
అసెంబ్లీలో చర్చించాం. పర్యాటక పాలసీ తీసుకువచ్చి ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తాం అన్నారు. ఎకో టూరిజం కింద త్వరలో వికారాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రంలో మరిన్ని పర్యాటక క్షేత్రాలు రావాల్సి ఉంది. వరితో పాటు వాణిజ్య పంటల ప్రోత్సాహానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు.. అనంతరం నటుడు చిరంజీవి మాట్లాడుతూ రాందేవ్‌ను కొనియాడారు. 'పొద్దుటూరు ప్రదేశం నాకు ముందే తెలుసు. నేను ఇల్లు కట్టుకున్నప్పుడే రాందేవ్ నాకు కొన్ని విదేశీ మొక్కలు ఇచ్చారు. మా ఇంటి వద్ద పెరిగిన మొక్కలను చూస్తే చాలా ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. మన హైదరాబాద్‌లోనే ఇలాంటి మొక్కలను రాందేవ్ తీసుకురావడం అభినందనీయం. ఆయన వ్యాపా- రవేత్తగా కాకుండా కళాకారుడిగా కనిపించారు' అని చిరంజీవి అన్నారు. ఎక్స్‌పీరియం పార్కు హైదరాబాద్‌కు తలమానికం అవుతుందని, ఒక కళాఖండంగా మిగిలిపోతుందని చిరంజీవి అన్నారు. విదేశాలకు వెళ్లినప్పుడు ఇలాంటి మొక్కలు, కళాకృతులు చూస్తుంటాం. ఇండియాకు తీసుకెళ్తే బాగుండని అనిపించేది. ఇక్కడ హైదరాబాద్ శివారులో అవి లభిస్తున్నాయంటే, చాలా ఆనందంగా ఉంది. మా ఇంటి దగ్గర నేను రోజూ కూర్చొనే ప్రదేశంలో బయటకు కనపడకుండా ఫెన్సింగ్‌లా డిజైన్ చేయమంటే, రాందేవ్ అద్భుతంగా చేసి ఇచ్చారు. నా ఇంటి చుట్టూ చాలా చక్కని చెట్లు పెట్టుకున్నా. రాందేవ్ 'కొత్తగా మొక్కలు వచ్చాయి చూస్తారా' అని అడుగుతూ ఉంటారు. ఒకప్పుడు వాటి ధరలు వేలు, లక్షల్లో ఉండేవి. ఇప్పుడు కోట్లలో ఉంటున్నాయి. అసలే నా సంపాదన అంతంత మాత్రంగా ఉంది. కొనలేనేమో అనిపించింది. గౌరవ ముఖ్యమంత్రితో ఇక్కడకు వచ్చి, చూస్తే ఇవన్నీ కొనేయాలనిపి స్తోంది' 'ఇలాంటి వాటిని పెట్టాలంటే వ్యాపార దృక్పథం ఉంటే సరిపోదు. అందుకే రాందేవ్‌లో ఒక ఆర్టిస్ట్‌ను చూస్తా. మొక్కలపై అంత ఇష్టం లేకపోతే దాదాపు పాతికేళ్ల ప్రయోగాలు చేస్తూ, విదేశాల్లో ఉన్న అరుదైన మొక్కలను సైతం ఇక్కడకు తీసుకొచ్చి, ఇది సాధ్యమే అని నిరూపించారు.

## ముందు మా చుట్టాలకే రైతు భరోసా!

మొదటిపేజీ తరువాయి..
అంటే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన సొంత గ్రామం బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి ఇచ్చుకుంటే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఏమో తమ చుట్టాలు ఉన్న మసీద్ గూడ గ్రామానికి ఇవ్వమని ఆర్డీఓ కి చెప్పానని బహిరంగ సభలోనే చెప్పారు. తెలంగాణలో ఉన్న మొత్తం 12,774 గ్రామాలకు గాను 577 గ్రామాలకు అంటే 4.5 శాతం గ్రామాలకు రూ.569 కోట్లు రైతు భరోసా నిధులు ఇచ్చారు.అదికూడా ఇలా మంత్రులు ఎమ్మెల్యేలు దగ్గరుండి తమ సొంత గ్రామాలకు, చుట్టాలు ఉన్న గ్రామాలకు ఇప్పించుకున్నారు.

# పదేళ్లు నేనే సీఎం!

మొదటిపేజీ తరువాయి..
చిర్రుబుర్రులాడుతున్న మంత్రుల మనోగతం ప్రశ్నార్థకంగా మారిందన్న చర్చ ప్రస్తుతం కాంగ్రెస్ శ్రేణులలో కొనసాగుతున్న నేపథ్యం. వచ్చే పదేళ్లు తానే సీఎంగా ఉంటానని ధీమా! పదేళ్లు నేనే సీఎం. 2034 వరకు తెలంగాణ ముఖ్యమంత్రిని నేనే! కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుంది. ఇవీ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు. వచ్చే పదేళ్లు తానే సీఎంగా ఉంటానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని బలంగా నమ్ముతున్నట్లు చెప్పుకొస్తున్నారు. ఇందుకు సంబంధించి సీఎం రేవంత్ ఓ ఉదాహరణ సైతం ప్రస్తావించారు. 1994 నుంచి 2004 వరకు ఓ రాజకీయ పార్టీకి అవకాశం ఇచ్చిన ప్రజలు, ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు మరో పార్టీకి అవకాశం ఇచ్చారని చెప్పుకొచ్చారు. 2014 నుంచి 2024 వరకు ఇంకో రాజకీయ పార్టీకి అవకాశం ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. ఇదే క్రమంలో 2024 నుంచి వచ్చే పదేళ్లు అంటే 2034 వరకు కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా ప్రజలు అవకాశం ఇస్తారని, తాను సీఎంగా ఉండి ప్రణాళికాబద్దంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని రేవంత్ చెబుతున్న మాట.

**కొత్త చర్చకు దారితీసిన రేవంత్ వ్యాఖ్యలు?**

సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన పదేళ్ల పాటు అధికారం అన్న లాజిక్ బాగానే ఉన్నా సీఎంగా తాను పదేళ్ల పాటు కొనసాగుతానని చెప్పడమే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో కొత్త చర్చకు దారి తీసింది. గతంలో కాంగ్రెస్ పార్టీ పవర్‌లో ఉన్నప్పుడు సీఎంలు మారారు. టీడీపీ పవర్‌లో ఉన్నప్పుడు చంద్రబాబే సీఎంగా ఉన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆరే సీఎంగా కొనసాగారు. అలాంటిది కాంగ్రెస్ పార్టీనే పవర్‌లో ఉన్నా తానే పదేళ్లు సీఎంగా ఉంటానని చెప్పడమే ఇంట్రెస్టింగ్‌గా మారింది.

**కాంగ్రెస్ అధిష్టానం విశ్వాసాన్ని నిలబెట్టుకునే నమ్మకమా!**

రేవంత్ వ్యాఖ్యల వెనుక ఆంతర్యమేంటన్న చర్చ మొదలైంది. రేవంత్ రెడ్డికి తనపై తనకున్న నమ్మకంతో ఇంతలా ధీమా వ్యక్తం చేస్తున్నారా? లేదంటే కాంగ్రెస్ అధిష్టానం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానన్న నమ్మకమా?లేక కాంగ్రెస్‌లో తనకు తిరుగులేదనే ధైర్యంతో మాట్లాడుతున్నారా అన్నది చర్చనీయాంశం అవుతోంది.

**ప్రజానీకం మూడ్‌ను అట్రాక్ట్ చేసే ప్రయత్నంలోనే రేవంత్ వ్యాఖ్యలు**

పార్టీ పవర్‌లో ఉంటుందని చెప్పడం వరకు ఓకే!కానీ తానే సీఎంగా ఉంటానని చెప్పడం వెనుక ఏదో స్ట్రాటజీ ఉందన్నచర్చ జరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తన అభిమానులు తన వెంట నడుస్తున్న నేతలకు భరోసా కల్పించేందుకే రేవంత్ ఇలా కామెంట్ చేశారన్న టాక్ వినిపిస్తోంది. పార్టీ పవర్‌లో ఉంటుంది.తాను సీఎంగా ఉంటానని చెప్పడం జనం మూడ్‌ను అట్రాక్ట్ చేసే ప్రయత్నం కూడా ఉందంటున్నారు.

**జీర్ణించుకోలేక పోతున్న సీనియర్లు**

పదేళ్ల పాటు తానే సీఎంగా ఉంటానని రేవంత్ రెడ్డి స్టేట్‌మెంట్ ఇవ్వడంపైమంత్రుల నుంచి మొదలు కాంగ్రెస్ ఎమ్మెల్యేల వరకు ఆసక్తికర మైన చర్చ జరుగుతోందని సమాచారం. కాంగ్రెస్ అధిష్టానం పెద్దల పూర్తి స్థాయి అండతోనే రేవంత్ రెడ్డి ఇంత ధీమాగా మాట్లాడుతున్నారని చర్చించుకుంటున్నారు. ఇటు తెలంగాణ ప్రజలను, అటు కాంగ్రెస్ హైకమాండ్‌ను సంతృప్తి పరిచేలా పరిపాలన చేస్తున్నానని, మళ్లీ తానే సీఎం అవుతానన్న విశ్వాసంతో రేవంత్ ఉన్నారని తెలుస్తోంది. అయితే ఇలా పదేళ్లు తానే సీఎం అని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేయడాన్నిభవిష్యత్ లోముఖ్యమంత్రి పదవిపై ఆశలు పెట్టుకున్న సీనియర్ మంత్రులు, ప్రతిపక్షాలు మాత్రం జీర్ణించుకోలేక పోతున్నారని రాజకీయవర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

**టెన్ ఇయర్స్ సీఎంగా ఉంటానని చెప్పడం పెద్ద ప్లాన్?**

టెన్ ఇయర్స్ సీఎంగా ఉంటానని రేవంత్ చెప్పడం వెనుక పెద్ద ప్లానే ఉందన్న టాక్ వినిపిస్తోంది. మళ్లీ కాంగ్రెస్ పవర్‌లోకి వస్తే లేకపోతే ఈ టర్మ్‌లో ఏదైనా ఇబ్బందులు వస్తే తమకు సీఎం పదవి వస్తుందని కొందరు కాంగ్రెస్ సీనియర్లు ఆశ పడుతున్నట్లు తెలుస్తోంది. సేమ్‌టైమ్ ప్రభుత్వం మీద వ్యతిరేకత ఉంది. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కారుపార్టీ పూర్తి స్థాయి- ంలో ధీమాగా ఉంది.

**పారిశ్రామిక వర్గాలు, అధికారులకు, ఓ సంకేతం పంపాలనే మాస్టర్ ప్లాన్?**

అటు పార్టీలో సీనియర్ నేతలను ఇటు అపోజిష- న్‌ను డైలమాలో పడేసేందుకు రేవంత్ ఇలాంటి స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారని పరిశీలకుల భావన. పారిశ్రామిక వర్గాలు, అధికారులకు, ప్రజలకు అందరికీ ఓ సంకేతం పంపాలనే మాస్టర్ ప్లాన్‌తోనే రేవంత్ తానే సీఎం అంటున్నారని చర్చ జరుగుతోంది. మరీ రేవంత్‌ది ధీమానా? లేక స్ట్రాటజీనా?ఆయన ఆశించినట్లు పదేళ్లు సీఎంగా ఉండగలుగుతారా? అన్న అంశంపై సాధ్యమయ్యే పని కాదని రాజకీయపరిశీలకులు అభిప్రా- యాన్ని వ్యక్తం చేస్తున్నారు.



printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

బుధవారం 29-1-2025





## డ్వాక్రా బజారులో వివో ఏలతో సమావేశం నిర్వహించిన ఏపిఎం పిచ్చయ్య



**మార్కాపురం, జనవరి 28, నీలగిరివార్త :**
మంగళవారం మార్కాపురం పట్టణం లోని ఎస్సి బిసి కాలనీ నందు గల డ్వాక్రా బజారు కార్యాలయం లో మండల సమాఖ్య సమావేశం గ్రామాలలోని గ్రామ సంఘాల కమిటీ సభ్యులు, విఒఎలతో డిఆర్ డి ఏ వెలుగు ఎపిఎం పిచ్చయ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి రవికుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఏ పి ఎం సేవా అవార్డును పిచ్చయ్య, మనోకుమారి లు తీసుకున్నందుకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు. తదనంతరం ఎపిఎం పిచ్చయ్య మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల మహిళల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మంగళవారం మండల సమాఖ్య సమావేశంలో మండలం లోని ప్రతి గ్రామంలో తప్పనిసరిగా గ్రామ సంఘాల సమావేశాలు నిర్వహిం చి ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు అందిస్తున్న ప్రభుత్వ రాయితీలను, స్వయం ఉపాధి అవకాశాలను వివరించాలని కోరారు. ప్రతి సభ్యురాలు జీవనోపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే విదంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. డ్వాక్రా మహిళలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వారిచేత జీవనోపాధి యూనిట్లు ఏర్పాటు చేయించాలని కోరారు. వారు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించేవిధంగా వారికి తెలియజేయాలని కోరారు. స్త్రీ నిధి, యస్విఇపి, ఉన్నతి బకాయిలు ఉన్నవారితో ప్రతి నెల క్రమం తప్పకుండా రుణాలు రికవరీ చేయించాలని తెలిపారు. సెర్ప్ నుండి వస్తున్న ప్రతి యాప్ లో సంబందిత వివరాలను సకాలంలో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోకుమారి, ఎల్సి కే నాగభూషణం, అధ్యక్షురాలు జాన్సీ,మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు, నాగమణి, సి సి నాగయ్య, వి ఓ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బొగ్గు శేఖర్ రెడ్డి



**మార్కాపురం, జనవరి 28, నీలగిరి వార్త:**
మండలం లోని బోడపాడు గ్రామంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశువైద్య శిబిరాన్ని మండల టిడిపి యూత్ అధ్యక్షులు బొగ్గు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం పశు వైద్య శాల అసిస్టెంట్ డైరెక్టర్ బి.చిన్న బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ గొర్రెలకు, మేకలకు, దూడలకి, నట్టల నివారణ, గేదెలకు, గర్భకోశ వ్యాధులకు సంబంధిత వ్యాధులకు మందులను రైతులకు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో గజ్జలకొండ పశు వైద్యాధికారి వి. అశోక్ కుమార్, ఇడుపూరు గ్రామీణ పశు వైద్యశాల జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పి.అనిత , యానిమల్ హస్బండ్రీ అసిస్టెంట్లు సాయితేజ, తేజస్విని , అటెండర్ కోటిరెడ్డి లు పాల్గొన్నారు.

## దేవరకొండ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్‌కు సన్మానం



**దేవరకొండ నీలగిరి వార్త**
దేవరకొండ పట్టణంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పున్న సంతోష్ కు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ఉత్తమ బ్యాంకర్ అవార్డు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ఉత్తమ బ్యాంకర్ అవార్డు పొందిన సందర్భంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కిరణ్ శిరందాసు కృష్ణయ్య, అఖిలభారత పద్మశాలి సంఘం కార్యదర్శి ఏలే యాదయ్య ,శ్రీశైలం నిత్య అన్నదాన సత్రం కోశాధికారి రావిరాల వీరయ్యలు కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారులకు ఉత్తమ సేవలు అందించి అవార్డు పొందడం పట్ల శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా న్యాయ సేవ సమితి సెక్రటరీ నీ కలిసిన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఏ.ప్రమీల జిల్లా న్యాయ సేవ సమితి సెక్రటరీ అయినా టి.నాగరాణి ని మర్యాదపూర్వకంగా కలిసి శాఖకి ఉపకరమైన అంశాల గురించి ఆమె సూచనలు సలహాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కొరకే "మన ఊరు -మన ఎమ్మెల్యే" కార్యక్రమం

### - మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి



**మార్కాపురం, జనవరి 28, నీలగిరి వార్త :**
మంగళవారంమార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని 7,8వ వార్డులలో "మన ఊరు- మన ఎమ్మెల్యే" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో నీ ప్రజలను కలిసి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ముఖ్యంగా 7,8 వార్డులలో అర్హులకు వితంతు పెన్షన్లు రావడం లేదని కొందరు తన దృష్టికి తీసుకు వచ్చారని త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. సాగర్ నీటి పైప్ లైన్లు లీకేజీలు అధికంగా ఉన్నాయని తన దృష్టికి మహిళలు తీసుకువచ్చారన్నారు. అక్కడక్కడ మురుగు కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయిఅని అన్నారు. అక్కడక్కడ రోడ్లు అసంపూర్ణంగా ఉన్నాయి అన్నారు. ఈ సమస్యలను రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని అధికారులు తక్షణమే స్పందించి రెండు మూడు రోజుల్లో ఈ సమస్య పరిష్కరించాలని అప్పటికప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలు కొత్త పెన్షన్లకు కొత్త రేషన్ కార్డులు కావాలని శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. అనంతరం సమస్యల పరిష్కారమే అజెండాగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వారు నిర్వహించిన చర్చా వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రజలు కొన్ని సమస్యలు శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఇది చర్చా వేదికలో శాసనసభ్యులు వారు మాట్లాడుతూ కొందరు రేషన్ కార్డులు కొత్తవి కావాలని కోరారని, కొత్త పెన్షన్లు కోసం తన దృష్టికి తీసుకువచ్చారు అని, కొన్నిచోట్ల కరెంటు పోల్స్ పాడయ్యాయి తన దృష్టికి తెచ్చారు అని, వాటర్ లీకేజ్ సమస్య ఉన్నదని కొందరు తన దృష్టికి తెచ్చారు అని వీటన్నిటిని ఒక నెలలోపే పరిష్కారం చూపిస్తానని అన్నారు.

గత వైసిపి ప్రభుత్వం తప్పిదాల వల్ల 65% ప్రజలకు మాత్రమే సాగర్ నీరు అందుతుందని, దాన్ని కూడా త్వరలోనే కొత్త టెండర్లు పిలిచి ప్రతి కుటుంబానికి సాగర్ నీరు అందేటట్లు చేస్తానని అన్నారు.

ఈ చర్చ వేదికలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ఐ వి సుబ్బారావు మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులకు తప్పని తిప్పలు

### దరఖాస్తుల పేరుతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్ సర్కార్!
### ప్రజాపాలన కాదు ముమ్మాటికీ ప్రజావ్యతిరేక పాలన.
### రేవంత్ సర్కార్ పై గ్రామసభల్లో పెల్లుబికిన జనాగ్రహం



**డిండి దేవరకొండ నీలగిరి వార్త**
ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మల్లొకసారి మోసం చేయడానికి నాలుగు స్కీముల నాటకం ఆడుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ ఏటి కృష్ణ అన్నారు.డిండి మండల కేంద్రం లో జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి,దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏటి కృష్ణ మాట్లాడుతూ రైతు భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు అర్హుల జాబితా సిద్ధం చేయడంలో అధికారులు ఫెయిల్ అయ్యారని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆడంబరంగా నిర్వహించిన గ్రామ సభల సాక్షిగా మీ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందని ఊరూరా తిరగబడుతున్న జనం, ఎక్కడికక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో చక్కర్లు కొట్టి ఎంజాయ్ చేసి వస్తె , మంత్రులందరూ పక్క రాష్ట్రాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమని అన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చెప్పడం సిగ్గుచేటు అని విమర్శించారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా? అని నిలదీశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు ఏమైనది.ఎన్నికల ముందు హామీలిస్తం అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.రాష్ట్రంలో పోలీసులు లేనిదే పాలన సాగేటట్టు లేదని మండిపడ్డారు.ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన పోలీసులు ఉండాల్సిందేనా?అని ప్రశ్నించారు చివరికీ గ్రామా సభలు కూడా పోలీసుల మధ్యే జరగాల అని ప్రశ్నించారు.

## స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత కల్పించాలి

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్



**నీలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 28:**
పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం ఎన్టీపీసీ టీ టీ ఎస్ జిల్లా పరిషత్ హైస్కూలు గ్రౌండ్ లో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతాలు అయినటువంటి కజిపల్లి ,మాతంగి కాలనీ,ఎలుకలపల్లి ,లక్ష్మీపురం,ఎలకలపల్లి గేట్, గుంటూరుపల్లి,కుందనపల్లి,మల్యాలపల్లి,రాజాపురం,మేడిపల్లి, అన్నపూర్ణ కాలనీ,చల్లపల్లి, దుర్గాపల్లి,గోలివాడ, మల్కాపురం ,వీర్లపల్లి, రానాపురం,కన్నాల, బామ్లు నాయక్ తండ, జంగాల పల్లి, మొదలగు గ్రామాల ప్రజలు ఎన్టీపీసీ వలన అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆయా గ్రామాల ప్రజల శ్రేయస్సు కోసం,వారి ఆరోగ్యం కోసం అదేవిధంగా ఆయా గ్రామాల అభివృద్ధికి అవసరమైన సౌకర్యాల కల్పన గురించి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధికారులకు ఆయా గ్రామాల ప్రజలతో కలిసి తమ అభిప్రాయాలను వెల్లడించారు,
జిల్లాలో ఉన్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రబ్బర్ స్టాంప్ లాగా వ్యవహరిస్తుందని ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిని ఎన్టిపిసి యజమాన్యం విస్మరిస్తుందన్నారు,స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత కల్పించాలి డిమాండ్ చేస్తున్నాం అన్నారు.కాంట్రాక్ట్ కార్మికుల నియామకాల విషయంలో అవినీతి జరుగుతుంది కలెక్టర్ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టాలి,నీరు నిధులు నియమాకాల విషయంలో ఎన్టిపిసి యజమాన్యం పారదర్శకంగా వ్యవహరించాలన్నారు ఎన్టిపిసి అధికారులు ప్రజల పట్ల మర్యాదగా వివరించాలని లేదంటే ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు అనేసి హెచ్చరించారు రోడ్లు చెరువులు పట్టణ అభివృద్ధి పనులు సి ఎస్ ఆర్ నిధులు ఖర్చు చేయాలన్నారు. ఎమ్మార్వో కార్యాలయం నుండి కమిషనర్ ఆఫ్ పోలీసు కార్యాలయం వరకు అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్లను పూర్తి చేయాలి, ఎమ్మార్వో కార్యాలయం నుండి ఎన్టీపీసీ పి టీ ఎస్ మెయిన్ గేట్ వరకు నిరుపయోగంగా ఉన్న 8 హై టెన్షన్ టవర్లును తొలగించాలి.పోలీస్ కమిషనర్ కార్యాలయం మరియు సోలార్ ప్లాంట్ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో ఒక్క అధునాతన స్టేడియం స్థానిక ప్రజల ఉపయోగార్థం నిర్మించాలి. గోదావరి ఖని మరియు గోలివడా సమ్మక్కా జాతర జరిగే అభివృద్ధి చేసి దేవాదాయ శాఖకు అప్పగించాలి.ఎన్టీపీసీ పోలీసు స్టేషన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ మధ్యలో పెట్రోల్ బాంక్ నిర్మాణం కోసం 100 ఎం ఎక్స్ 100 ఎం స్థలాన్ని కేటాయించాలి. ఎన్టీపీసీ ప్రస్తుతం ఉన్న ప్లాంట్లలో తరువాత రాబోయే ప్లాంట్లలో స్కిల్డ్, సెమి- స్కిల్డ్, అన్- స్కిల్డ్ క్యాటగిరి లలో 100 శాతం స్థానిక నిరుద్యోగ యువతకు మాత్రమే ఉపాధి కల్పించాలి. కాలుష్యం భారిన పడుతున్న మతాంగి కాలనీ ఇళ్లను తరలించి వారికి పునరావాసం కల్పించాలి.కాంట్రాక్టు ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అన్ని వసతులతో కూడిన హాస్పిటల్‌ను ఏర్పాటు చేసి వైద్య సౌకర్యాలు అందించాలి. కాంట్రాక్టు కార్మికుల,అవుట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలు, అలవెన్స్‌లు పెంచాలి.360 కోట్ల రూపాయలు ప్రభావిత డివిజన్ల మరియు గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధి కొరకు కమ్యూనిటీ హాళ్లు, స్కూల్స్, రోడ్స్, డ్రైనేజీ, నిర్మాణం కోసం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి.సి.ఎస్ ఆర్ నిధులు కేవలము రామగుండం నియోజకవర్గంలో మాత్రమే ఖర్చు చేయాలి.ఎన్టీపీసీ పోలీసు స్టేషన్ నుండి మార్కెట్ వరకు ఉన్న ఖాళీ స్థలంలో 100 షాప్ ల నిర్మాణం చేపట్టాలి.పైన పేర్కొన్న ప్రధాన డిమాండ్లను పరిశీలించి రామగుండం నియోజకవర్గంలో ఉన్నటువంటి ఎన్టీపీసీ సంస్థ రామగుండం అభివృద్ధికి అండగా ఉండాలని , ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతాల ప్రజల మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజా అభిప్రాయ సేకరణ జరుగుతున్న ప్రదేశం వద్దకు వెళ్లి తమ అభిప్రాయాలను తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్,ఎన్టీపీసీ ప్రభావిత ప్రజలు, మాజీ మేయర్ అనిల్ కుమార్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత స్థానాలను పొందాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

కష్టపడి చదివి ఉన్నత స్థానాలను పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం, స్పోర్ట్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు కష్టపడి ప్రతీరోజూ చదవాలని, పరీక్షలకు కేవలం 30 రోజుల వ్యవధి మాత్రమే ఉందని తెలిపారు. ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య కోసం మంచి ఆలోచనలతో కోర్సు లను ఎంపిక చేసుకోవాలని, లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా సాగాలని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని 20 ప్రభుత్వ కళాశాలల్లో నీ ఎంపిక చేసిన విద్యార్థులకు జే.ఈ.ఈ. వంటి పరీక్షలలో సీటు సాధించేందుకు కోచింగ్ తరగతులు ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆన్ లైన్ తరగతుల ద్వారా అనుభవజ్ఞులైన ఉపాద్యాయులచే కోచింగ్ తరగతులు నిర్వహించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కోచింగ్ లో హాజరయ్యే అవకాశం కల్పించికోవాలని తెలిపారు. దాతల సహకారంతో కళాశాలకు అవసరమైనవి సమకూర్చుకోవాలని సూచించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి షేక్ సలాం



మాట్లాడుతూ, పరీక్షల లో మంచి ర్యాంకులు సాధించాలని, కష్టపడి చదవాలని, సమయం వృధా చేయకూడదని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారీ మాట్లాడుతూ, తాను ఇదే కళాశాలలో చదువుకున్నానని, ఇదే కళాశాలల్లో ప్రిన్సిపాల్ గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. గత సంవత్సరం వార్షిక పరీక్షలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 45 శాతం, రెండవ సంవత్సరంలో 72 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం 80 శాతం టార్గెట్ గా నిర్ణయించామని తెలిపారు. అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకొని మంచిగా చదవాలని ప్రతీసారి విద్యార్థులకు తెలియజేస్తున్నమని అన్నారు. సమయం వృధా చేయకూడదని తెలిపారు. స్థానిక డాక్టర్లు నగదు ఆర్థిక సహకారం అందించారని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్ ను తిలకించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు కలెక్టర్ అందజేశారు. దాతలను శాలువా,మెమోంటో లతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దాతలు డాక్టర్ జి.రవీందర్ రెడ్డి, డాక్టర్ ఆర్వింద్, డాక్టర్ కృప, కళాశాల ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు



**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ జనవరి 28:**
హనుమకొండ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం రోజున హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు ఈ యొక్క హుండీ లెక్కింపులో నోట్లు 33, లక్షల87, వేల817/-, రూపాయలు రాగా కాయిన్స్ 2, 39,405/- మొత్తం 36,27,222/- రూ. వచ్చినవి. 44 విదేశీ కరెన్సీ నోట్లు, 8 గ్రాముల మిశ్రమ బంగారం, 1 కిలో 900 గ్రాముల మిశ్రమ వెండి వచ్చాయని ఆలయ ఈవో ఒక ప్రకటనలో తెలిపారు ఈ సంవత్సరం ఆదాయం టికెట్ల ద్వారా 30,71,341/-టెండర్ల ద్వారా 43,38,000/- హుండీ ద్వారా 36, 27,222/- మొత్తం 1,10,36, 563/- రూపాయల జాతర ఆదాయం వచ్చినట్లు గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం వీరభద్రుని ఆదాయం 15, 97, 058/- రూపాయల అదనపు ఆదాయం సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనిల్ , పిడి శెట్టి కనకయ్య,కాంకల సమ్మయ్య, సిద్దమల్ల వెంకటేష్, పూదరి రవీందర్ గౌడ్, %ఎ%. సదానందం, యాటపోలు శ్రీనివాస్, శ్రీ సరస్వతీ సేవా సమితి కొత్తకొండ సభ్యులు, శ్రీ శ్రీనివాస సేవా సమితి హనుమకొండ సభ్యులు శ్రీ వెంకటేశ్వర స్వామి సేవా సమితి వరంగల్ సభ్యులు, గోమాత సేవా సమితి హుస్నాబాద్ సభ్యులు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య ముఖ్య రాంబాబు అర్చకులు శ్రీకాంత్ రమేష్ సందీప్ శివకుమార్ శరత్చంద్ర శ్రావణ్ సిబ్బంది రవీందర్ నారాయణరావు శ్రీధర్ అనూష రాజు రాజేందర్ , ఆలయ కార్య నిర్వాహన అధికారి పి కిషన్ రావు ముల్కనూర్ ఏఎస్ఐ సంపత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సాధికారిత సంఘాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గ్రామస్థాయి నుండి పటిష్ట వంతం చేస్తాం

**పొలాస నరేందర్ కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా**

**వేములవాడ పట్టణంలో బీసీ సాధికారిత సంఘం ఆధ్వర్యంలో త్వరలో**

**భారీ సదస్సును నిర్వహిస్తాం..**



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
పొలాస నరేందర్ కన్వీనర్ అధ్యక్షులు రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని గ్రామాలలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని బీసీ కులాలను కలుపుకొని పటిష్టవంతమైన కమిటీలను పారదర్శకంగా ఉండే విధంగా కమిటీలను వేయనున్నామని వేములవాడ పట్టణంలోని ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయం లో జరిగిన వేములవాడ పట్టణ బీసీ సాధికారిత సంఘం కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ అన్నారు బీసీ యువత మరియు బీసీ మహిళ సంక్షేమం కొరకు వారి ఐక్యత కొరకు వారి సమస్య పరిష్కారం కొరకు కృషి చేయుటకు గాను వేములవాడ పట్టణ మహిళ అధ్యక్షులుగా నీతూ సింగ్ ప్రధాన కార్యదర్శి గా చింతలటానం తేజస్వినీ మరియు జిల్లా మహిళ అధ్యక్షులుగా గుజ్జీ తార జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పడిగేల మానస ప్రధాన కార్యదర్శి గా మెరుగు జలను అలాగే వేములవాడ పట్టణ యువత కమిటీ అధ్యక్షులుగా గంగ శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి గా యిన్నారపు సాగర్ ను జిల్లా యువత అధ్యక్షులుగా ఆంకారపు మహేష్ ప్రధాన కార్యదర్శి గా గుజ్జె శివరామ్ ను నియమించడం జరిగిందని నరేందర్ వారి నియామకాన్ని ప్రకటించారు త్వరలో వేములవాడ పట్టణంలోని 28 వార్డ్ లలో వార్డ్ కమిటీలను అలాగే రాజన్న సిరిసిల్లా జిల్లాలోని అన్ని మండలాలకు మండల కమిటీలు మండల అనుబంధ కమిటీలు వేయుటకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని నరేందర్ అన్నారు జిల్లాలో పూర్తి స్థాయిలో కమిటీలు పూర్తి చేసిన పిదప వేములవాడ పట్టణంలో బీసీల భారీ బహిరంగ సదస్సును ఏర్పాటు చేసి ఇట్టి బీసీ బారి సదస్సుకు అన్ని రాజకీయ పార్టీలలో నున్న బీసీ ప్రజా ప్రతినిధులను బీసీ రాష్ట్ర నేతలను ఆహ్వానిస్తామని నరేందర్ అన్నారు బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా ఉపాధి పరంగా మరియు తదితర అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో బీసీ సాధికారిత సంఘం పనిచేస్తుందన్నారు పట్టణ యువత కమిటీ లో పలువురు యువకులకు నియామక పత్రాలను నరేందర్ అందజేశారు సమావేశంలో పాల్గొన్నవారు తూపుకారి సత్తయ్య పట్టణ బీసీ సాధారిత సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్ ఉపాధ్యక్షులు ఉయ్యాల బూమయ్యా ఏ.ఎ.రాహిల్ ఎండీ అబ్దుల్ పాషా ఆన్నారపు సాయి కుమార్ తో పాటుగా జిల్లా బీసీ సాధికారిత సంఘం ప్రచార కార్యదర్శి ఆంబాటి సంతోష్ జిల్లా ఉపాధ్యక్షులు గోగికారీ సత్యం జిల్లా అధికార ప్రతినిధి మైలారం రాము జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రామస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన అంజనీకుమార్

**చల్మెడ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరిక...**



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సీనియర్ నాయకులు దొంతుల అంజనీకుమార్ తిరిగి తన సొంత పార్టీ బిఆర్ఎస్ పార్టీలోకి మంగళవారం చేరారు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మినరసింహారావు చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకొని బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు నాలుగు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన అంజనీ కుమార్ మళ్ళీ తన సొంత పార్టీ బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు ఈ సందర్భంగా ఆంజనీ కుమార్ మాట్లాడుతూ క్రాంగెస్ పార్టీ పరిస్థితి నేను పార్టీ లో చేరిన 4 రోజులకే అర్థమైంది రానున్న రోజుల్లో అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమైని నమ్మి పార్టీ లోకి చేరానని తెలిపారు.

## మంద కృష్ణకు పద్మశ్రీ.. డప్పుకు దక్కిన అరుదైన గౌరవం



**ఎమ్మార్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ గారి ఆధ్వర్యంలో**

**మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం**

**సంబరాలు జరుపుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు**

**భీమదేవరపల్లి మండల్ వార్త న్యూస్ :**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల్ ముల్కనూర్లో మంగళవారం రోజున జరిగిన సమావేశంలో మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య మాజీ ఉపసర్పంచ్ కొలువురు రాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పడిన ఎమ్మార్పీఎస్ వర్గీకరణ పోరాటం చేసుకుంటూనే అన్నగారిన వర్గాలకు ఆరోగ్యశ్రీ మరియు వృద్ధులకు వితంతులకు వికలాంగులకు పెన్షన్ పెంచే విషయంలో పోరాటం ఎస్సీ రిజర్వేషన్లు ప్రమోషన్లు రిజర్వేషన్స్ మరియు బుడగ సంఘ ప్రజలకు కుల సర్టిఫికెట్ జిల్లా కేంద్రంలో ఇచ్చేది కానీ నా బుడగజంగా ప్రజలకు ఇబ్బంది అవుతుందని పోరాటం చేయడం వల్ల మండల కేంద్రంలోని అన్ని కులాలకు ఇచ్చినట్లు కుల సర్టిఫికెట్ జారీ చేయడం జరిగింది రేషన్ కార్డుల బియ్యం ఒక్క మనిషికి నాలుగు కిలోలు వస్తే సరిపోతలేవు అని మంద కృష్ణ మాదిగ ఆకలి కేకల పూరి యాత్ర చేయడం వల్ల ఈరోజు ఆరు కిలోలకు బియ్యం పెంచడం జరిగిందని అనేక పోరాటాలు చేసిన మందకృష్ణ మాదిగ సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించినందుకు మా భీమదేరుపల్లి ఎమ్మార్పీ మరియు అనుబంధ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తు ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య మాజీ ఉపసర్పంచ్ మాడుగుల రాజు వైస్ ఎంపీపీ మాజీ మాడుగుల మాడుగుల అశోకు మాడుగుల వీరస్వామి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి పార్నందుల సురేష్ కాదాస్ ప్రవీణ్ మాజీ సర్పంచ్ కండి రమేష్ మాజీ ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్ ప్రభాకర్ అంబాల రాజ్ మాడుగుల తిరుపతి మాడుగుల స్వామి గొర్రె సదానందం తూముల స్వామి కండే చిరంజీవి నీ ఒక వర్గ నాయకులు లింగాల సాయన్న గాదపాక రవి గడిపె కొమురయ్య బత్తుల చంద్రమౌళి బుడిగజంగా నాయకులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం





**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మహాజన నేత మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన నేపథ్యంలో మంద కృష్ణ మాదిగకి ఘనంగా పాలాభిషేకం చేసిన బహుజన నాయకులు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాట్లాడుతూ దళిత హక్కుల కోసమే అన్యాయం జరుగుతుందని ఉద్దేశంతో 1994 జూలై 7వ తేదీన ప్రకాశం జిల్లా ఇదుముడి గ్రామంలో 20 మంది యువకులతో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఒకవైపు జాతికి జరుగుతున్న అన్యాయం రావాల్సిన పొలాల కోసం పోరాటం చేస్తూనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అండగా నిలిచింది కేవలం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని అన్నారు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఎస్సీ వర్గీకరణ కోసం పుట్టగా అనేకమైనటువంటి సామాజిక ఉద్యమాల కోసం పోరాటం చేసింది. ఖమ్మం జిల్లాలో మధుర నియోజకవర్గంలో నసీమా అనే చిన్నారి గుండె జబ్బుతో సతమవుతున్న విషయాన్ని తెలుసుకున్న మందకృష్ణ మాదిగ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గుండె జబ్బుతో బాధపడుతున్న పిల్లలను ఒక తాటిపైకి తెచ్చి ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డితో ట్యాంక్ బండ్ పై జరిగినటువంటి మహోన్నతమైనటువంటి ఉద్యమంలో గుండె జబ్బుతో బాధపడుతున్న పిల్లలకు ఎంత ఖర్చైనా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి అని జీవో తీసుకొచ్చేదాకా ఉద్యమం చేయగా నేడు గుండె జబ్బుల కోసం పోరాటం చేయగా సబ్బండ వర్గాలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతుందంటే ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన పథకమే ఆరోగ్యశ్రీ అది కేవలం ఎమ్మార్పీఎస్ పోరాటం ఫలితమే అని అన్నారు వాటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా వృద్ధులు వితంతువులు వికలాంగులకు వారు పడుతున్నటువంటి అవస్థలను గ్రహించి వృద్ధులు వితంతులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలోనే పోరాటం చేయగా విభజన సమయంలో రెండు రాష్ట్రాల్లో పింఛన్ విధానమలవుతుందంటే కేవలం ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమమే అని పేర్కొన్నారు ఆకలితో ఉన్నటువంటి పేదలకు కనీస భోజనం అందక ఎంతో మంది మరణిస్తున్నారని వారికి కూడా ఆహార భద్రత కల్పించాలని ఉద్దేశంతో ఆకలి కేకలు అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేసి తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి పేదలకు ఉచిత బియ్యం పంపించాలని ఉద్యమం చేసిన ఘనత కూడా మందకృష్ణ మాదిగకు దక్కుతుందని అన్నారు ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కూడా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం కూడా అందించబోతుందని విషయం కూడా అది కేవలం ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమమే అని అన్నారు జాతి సమస్యను సమాజ సమస్యను అన్నిటికీ పోరాటాలకు చిహ్నంగా ఉద్యమాలు చేసినటువంటి బహుజన నాయకుడు కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు గ్రహీత లభించడం బహుజనలకు దక్కిన అవార్డుగా మేము భావిస్తున్నామని అన్నారు ఫిబ్రవరి ఏడవ తేదీన జరగబోయేటువంటి వేల గొంతులు లక్షలాది డబ్బులు అని నినాదంతో వర్గీకరణ అమలు చేస్తే కృతజ్ఞతగా డప్పుల మోత మోగుతుందని లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వం పై చావు డప్పు మొగుతుందని అన్నారు ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ కార్యదర్శి ఎల్తూరి సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మేకల రవి మాదిగ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు మాదిగ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రేణిగుంట్ల సాంబయ్య మాదిగ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ మాదిగ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరం వెంకటేష్ మాదిగ బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతురి శంకర్ మాదిగ గోపాల్పూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొయ్యడ రాజేందర్ మాదిగ చిలుముల ప్రమోద్ మాదిగ రమేష్ మాదిగ భీమ్ యూత్ అధ్యక్షులు అల్లకొండ బాలస్వామి మాదిగ మారపల్లి అనురుద్ మాదిగ ఎల్తూరి వినయ్ మాదిగ సంద్ర పవన్ మాదిగ మాటూరు శీనుమాదిగ ఎర్రోళ్ల ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

## మెదక్-నిజామాబాద్-అదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరిక్రిష్ణ పర్యటన వివరాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**

కరీంనగర్ టౌన్, ఆర్నకొండ, చొప్పదండి పట్టణం లో వున్న పలు పాఠశాలలు, కళాశాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. కరీంనగర్ రూరల్ పట్టభద్రులతో సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ, ఉద్యోగుల, నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వ్యక్తి గా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయడంలో కృషి చేశానని తెలియజేయడం జరిగింది. ఉద్యోగ భద్రత మరియు ఆరోగ్య భద్రత కల్పించడం వంటి అతి ముఖ్యమైన విషయాల ఆవశ్యకత ను ప్రస్తావించారు, గవర్నమెంటు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో ముందు వుంటానని తెలియజేయడం జరిగింది. ఉద్యోగుల, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడానికి తన 19 ఏళ్ల సర్వీస్ ను వదులుకొని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా మీ ముందుకు వస్తున్నానని, ప్రభుత్వానికి, పట్టభద్రులకు మధ్య ఒక కనెక్టింగ్ లింక్‌గా వుంటానని తెలియజేయడం జరిగింది. శాసన మండలిలో నిరుద్యోగుల గొంతుక నవుతానని.. మార్చ్ లో జరగబోయే శాసన మండలి ఎన్నికల్లో మీ వాడిగా ,మీ కుటుంబ సభ్యుడి గా నన్ను ఆశీర్వదించి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ లో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి నన్ను ఆశీర్వదించవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో పాఠశాలల, కళాశాలల యాజమాన్యం ,స్టాఫ్ మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి

**భీమదేవరపల్లి మండలం నీలగిరి వార్త న్యూస్ జనవరి 28:**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొక్కిసా రాజు(35) మంగళవారం ఉదయం రోజువారి విధంగ తాటి కల్లును చెట్టు నుండి విడుస్తున్న తరుణంలో మోకు జారి ఉదయం 11 గంటల ప్రాంతంలో రైతు వేదిక సమీపంలో ఉన్న కలం తోటలో తాటిచెట్టిపై నుండి పడి అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు మృతునికి ఒక బాబు(13) ఒక కూతురు(12) భార్య స్వప్న ఉందని ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబా తెలిపారు.

## అర్హులైన గౌడ కులస్తులందరికీ గీత కార్మిక లైసెన్సులు అందిస్తాం

**ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంతరావు**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
అర్హులైన గౌడ కులస్తులందరికీ గీతా కార్మిక లైసెన్సులు అందిస్తామని ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంతరావు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. గౌడ కులస్తులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గౌడ సమస్యల పరిష్కారానికి జై గౌడ ఉద్యమం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం జిల్లా అధ్యక్షులు రంగోళ్ళ మురళి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, తలమడ్ల మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి విశేష స్పందన




**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య సత్రంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కటకం శ్రీనివాస్ ప్రారంభించారు సుమారు రెండు వందల మంది కంటి సమస్యలు ఉన్నవారు శిబిరానికి వచ్చి ఉచిత పరీక్షలను చేయించు కున్నారు.వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా రేకుర్తి కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్ చేయిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు జోనల్ ఛైర్మెన్ మారం కుమార్ కటకం కిషన్ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు బుస్సా శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తాజా మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బింగి మహేష్ నగుబోతు రవీందర్ కట్కూరి శ్రీనివాస్ డాక్టర్ ఆనంద్ రెడ్డి అల్లాడి రమేష్ మాజీ కౌన్సిలర్ నిమ్మచెట్టి విజయ్ సిరిగిరి చందు గోలి మహేష్ బిఆర్ఎస్ నాయకుడు రామతీర్థపు రాజు బాశెట్టి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
ఇల్లు కాలిపోయిన బాధితురాలికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్. కామారెడ్డి జిల్లారామారెడ్డి మండలం మద్దికుంట గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా దగ్ధమవడంతో బొమ్మిడి శోభ అనే బాధితురాలు షబ్బీర్అలీ ని కలిసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరగా వారిని ఓదార్చి వారికి తక్షణమే ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి సరిపడా బట్టలు మరియు సామాగ్రిని అందివ్వడం జరిగింది. వారికి ఇంద్రమ్మ ఇంటి పథకంలో ఇంటిని కేటాయిస్తామని వారి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

# ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం దుర్మార్గమైన చర్య.. ఆర్షం మధుకర్..

కూకట్ పల్లి జనవరి 28 నీలగిరి వార్త
ఆత్మకూర్ మండల కేద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బంతిని వంశీ గౌడ్ అద్యక్షతన జరిగిన సమావేశంలో బి ఆర్ ఎస్ వి స్టేట్ లీడర్ ఆర్షం మధుకర్ ముఖ్యఅతిథి గా హాజరై మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పైన మాట్లాడితే దిష్టిబొమ్మ దగ్ధం చెయ్యడం కాంగ్రెస్ నాయకుల పిరికి చర్య అని ఆయన అన్నారు.అభివృద్ధి పైన సోయిపెట్టండి కానీ దిష్టిబొమ్మలు తగలబెట్టడం కాదు అని పరకాల నియోజకవర్గాన్ని కెసిఆర్ నాయకత్వం లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో చల్లా ధర్మారెడ్డి అనేకమైన సంక్షేమ పథకాలతో కొన్ని వేలకోట్ల తో అభివృద్ధి చేసిన ఘనత వారికే సొంతం అని అన్నారు. చల్లా ధర్మారెడ్డి వల్లే కొందరు రాజకీయ నాయకులగా తీర్చిదిద్దబడినారు కానీ దిష్టిబొమ్మల దహన కార్యక్రంలో మీరు పాల్గొనడం కొంచం మానవత్వంతో ఆలోచించ వలసిన అవసరం అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని మధుకర్ అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు అడ్డమైన పనులతో కాదు ప్రజలకు హామీ ఇచ్చినా ఆరు గ్యారంటీల స్కిమ్ లు అములుచేయండి అని భూటకపు వాగ్దనాలతో అధికారం లో వచ్చి సమయాన్ని వృధాచేయడం మానుకోవాలి. అని ఆయన హితవు పలికారు. గ్రామా సభల పేరు తో ప్రజలను గందరగోళ పరుస్తూ కాలయాపన మానుకోవాలి అని ఆయన అన్నారు. ధర్మారెడ్డి అభివృద్ధి చేసిన పనులే తప్పామరొక్కటి లేదు. అన్నారు .మళ్లి దిష్టి బొమ్మలు పునరావృతం అవుతే తీవ్రమైన సంకేతాలు ఉంటాయి. అని మధుకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రంలో చల్ల యువ సేన నాయకులూ వేల్పుల గణేష్ రత్నాకర్ అరవింద్ గౌడ్ రాజ్కుమార్ రాజేష్ పందు తదితరులు పాల్గొన్నారు .

# బండి సంజయ్‌ని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

### సోషల్ సైంటిస్ట్ మేడ ప్రవీణ్ కుమార్



కూకట్ పల్లి జనవరి 28 నీలగిరి వార్త
ప్రజా యుద్ధ నౌక, ప్రజా కవి , వాగ్గేయకారుడు గద్దర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన మతి స్థిమితం లేని తంబాకు బ్రాండ్ అంబాసిడర్ బండి సంజయ్ ని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి. అని సోషల్ సైంటిస్ట్ మేడ ప్రవీణ్ కుమార్ అన్నారు. అసలు ఉద్యమాలు అంటే తెలియని బండి సంజయ్ కి త్యాగం గురించి పోరాటాల గురించి ఏం తెలుసు, అని ఆయన ఎద్దేవా చేశారు. తన జీవితాన్ని ప్రజలకు అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి గద్దర్ అని ఎందరో పీడిత, తాడిత, శ్రామిక వర్గాలను తమ పాటతో కవిత్వం తో చైతన్యం చేసిన గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఆయువుపట్టు అయ్యాడు అని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమం లో తన ఆట, పాట ద్వారా యువతను ప్రేరేపించి తెలంగాణ సాధనలో ముఖ్య పాత్ర గద్దర్ పోషించిన విషయం బండి సంజయ్ కి తెలియదా అని ఆయన ప్రశ్నించారు. తాను ఒక కులానికో లేకుంటే ఒక ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదు అని దేశ వ్యాప్తంగా పీడిత ప్రజలకు దిక్సూచీ. వెన్నులో తూటాలను పెట్టుకుని తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో వేదికల మీద తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రజలకు చెప్పి చైతన్యం చేశారు అని ఆయన అన్నారు. శ్రమజీవి పనిలో, కార్మిక, కర్షక, విద్యార్థి, కూలీల పాటలలో గద్దర్ కనపడతాడు. తెలంగాణ అంటే గద్దర్, గద్దర్ అంటే తెలంగాణ అనేలా తెలంగాణ కళలకు, దూం దాం లకు ఆద్యుడు గద్దర్. అలాంటి గొప్ప కళాకారునికి నీవు అవార్డు ఇవ్వడం ఏంటీ తానే తనకు వచ్చిన అవార్డులను ఎన్నింటినో తిరస్కరించి కోట్లాది ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నాడు అని ఆయన అన్నారు.అమరుల మీద ఎవరూ కూడా చెడుగా మాట్లాడరు. నీకు సంస్కారం లేదని నువు తంబాకుగాడివని మరోసారి నిరూపించావు అని మేడ ప్రవీణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులయిన మోడి, అమిత్ షా లా చెప్పులు మోసే నీకేం తెలుసు త్యాగం, పోరాటం అంటే, నీవు గద్దర్ కి మరియు పీడిత శ్రామిక వర్గానికి బేషరతుగా క్షమాపణ చెప్పక పోతే నీ పార్టీ కి నీకు బుద్ధి చెప్పడం తప్పదు అని మేడ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# స్టాంప్ పేపర్‌లు లేక విద్యార్థుల అవస్థలు

### వైట్ పేపర్ పై ఫ్రకింగ్ చేసిన మీ సేవా, కళాశాలలో స్వీకరించాలి : కోలా రవీందర్ ముదిరాజ్

హైదరాబాద్ నీలగిరి వార్త( జనవరి 28) :
స్టాంప్ పేపర్లు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు విద్యార్థుల ఫీజు మాఫీ కొరకై 20 రూపాయల స్టాంప్ పేపర్ పై డిక్లరేషన్ ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉంది కానీ ఎస్ ఆర్ ఓ ఆఫీసులో స్టాక్ లేక ఇబ్బంది పడుతు విద్యార్థులు కార్యాలయ చుట్టూ సమయం వృధా చేసుకుంటున్నారు తిరుగని ఆఫీస్ లేదు డిస్ట్రిక్ట్ రిజిస్టర్ ఈ సమస్య పై త్వరగా స్టాకును అన్ని రిజిస్టర్ కార్యాలయం అందించాలని కొన్ని మీసేవ కేంద్రాలు కాలేజీలు 100 రూపాయల స్టాంప్ పేపర్ పై డిక్లరేషన్ ఇస్తే చెల్లవని విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు ప్రజల ఇబ్బందిని గుర్తించి త్వరగా స్టాకును అందిస్తారని 20 రూపాయల స్టాంప్ పేపర్ దొరకనప్పుడు 50 రూపాయల పైన గాని 100 రూపాయల పైన గాని వైట్ పేపర్ పై ఫ్రకింగ్ 20 రూపాయల స్టాంపింగ్ చేయించిన మీసేవ వారు కాలేజీ వారు స్వీకరించాలని సంబంధిత విద్యాశాఖకు కాలేజీలకు ప్రభుత్వం కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వాలని విద్యార్థులు సామాజిక కార్యకర్త కోలా రవీందర్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్
బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును మంగళవారం ఉదయం జరిగినది,ఈ కార్యక్రమానికి సహకరించినవారు- గుండా సాయి గణేష్. బెల్లంకొండ స్వప్న. హర్షిత. హస్విక్,ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య, ధర్మకర్తలు.గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, ఆనందం వెంకట్, సంపత్ కుమార్, వేదన్స్ కుమార్, రమ. లక్ష్మి. సుశీల. సుప్రియ, ఆలయ సిబ్బంది మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సిపిఎస్ వద్దు యుపిఎస్ వద్దు, ఓ పి ఎస్ అమలుపరచండి. కాకాని లక్షణమూర్తి

కూకట్ పల్లి జనవరి 28 నీలగిరి వార్త
ఏప్రిల్ లో అమలవుతున్నటువంటి యూనిఫైడ్ పెన్షన్ స్కీమును రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించకుండా ఓపిఎస్ విధానాన్ని తీసుకురావాలని టీఎస్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి కొలిపాక వెంకటస్వామి అన్నారు మంగళవారం జిల్లా పరిషత్ హాల్లో జరిగిన సమావేశంలో వెంకట్ స్వామి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా సిపిఎస్ ను అమలు చేసి ఉద్యోగస్తులను మోసం చేసిందని అన్నారు ఇప్పుడు ఉద్యోగులు ఉద్యమాలు చేస్తుంటే తట్టుకోలేని కేంద్ర ప్రభుత్వం కొత్త మోసానికి తెరలేపిందని అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానం చాలా అధ్వాన్నంగా ఉందన్నారు యూనిఫైడ్ పెన్షన్ స్కీమును అమలు చేయవద్దని అన్నారు త్వరలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే తప్పకుండా ఓపిఎస్ ఇచ్చేంతవరకు శాసనమండలిలో పోరాడుతానని అన్నారు.జనగామ జిల్లా అధ్యక్షులు కాకాని లక్ష్మణమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీము సిపిఎస్ కంటే అధ్వాన్నంగా ఉందని మాకు సిపిఎస్ వద్దు యుపిఎస్ వద్దు తప్పకుండా మాకు ఓ పి ఎస్ అమలు చేయాలని అన్నారు వరంగల్ జిల్లా సభా సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తమ ప్రసంగంలో ప్రభుత్వం ఏర్పడితే పాత



పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని తెలిపి మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందన్నారు అదేవిధంగా ఇప్పుడు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసినటువంటి యుపిఎస్ విధానాన్ని చూస్తే ఉద్యోగుల జీవితాలు పెనం నుంచి పొయ్యిలో పడిన విధంగా ఉందని అన్నారు ఇప్పటికే ప్రభుత్వాలు రెండు లక్షల ఉద్యోగుల సిపిఎస్ పేరుతో ఉద్యోగ భద్రత లేకుండా మోసం చేస్తుందని అన్నారు అందుకే కేంద్ర ప్రభుత్వం జారీచేసిన యుపిఎస్ నోటిఫికేషన్ నుతీవ్రంగా వ్యతిరేకిస్తూ జిల్లా పరిషత్ ఎదుట నోటిఫికేషన్ ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపామన్నారు ఎట్టి పరిస్థితుల్లోనూ యూనిఫైడ్ పెన్షన్ స్కీం విధానాన్ని అమలుపరచనీయమని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు ఉద్యమాన్ని ఉధృతంగా కొనసాగిస్తామని అన్నారు అనంతరం టీఎస్ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది ఇంటి ముందు ఇల్లాలు ముగ్గు అనే శీర్షికతో సంక్రాంతి పండుగ సందర్భంగా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు ఆన్లైన్ ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది ఈ పోటీలో బచ్చన్నపేట మండలంలో మోడల్ స్కూల్ లో పనిచేస్తున్నటువంటి టి సుహాసిని కి మొదటి బహుమతి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిసోజు లింగమూర్తి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీలత జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ మనోజ్ కుమార్ ఆర్థిక కార్యదర్శి బెజ్జం సునీల్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు రామ నందగిరి సుభాష్ రాజేష్ త్రిపాల్ రెడ్డి, రాజు జిల్లా కార్యదర్శిలు అనిల్ కుమార్ శ్రీధర్ మహిళా కార్యదర్శి సుహాసిని మంజుల కార్యదర్శులు నాగర్జున కుమారస్వామి సాయిచరణ్ మరియు ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వరశ్రీ డా. పెట్లు కొండల్‌రావు కం ఘన సత్కారం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త
కళానిలయం, త్యాగరాయ గానసభ సంయుక్త అధ్య' ర్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్యాగ రాయగానసభ అధ్యక్షుడు లయన్ కళా వి, వి ఎస్ జనార్ధన మూర్తి, మాజీ స్పీకర్ మధు సూధనా చారి హాజరైనారని తెలిపారు. సీనియర్ రిపోర్టర్ రమణ కుమారుడు దివంగత పణి భార్గవ్ పేరిట ఈ ఆత్మీయ సత్కారం తో పాటు పలువురికి సేవా రంగంలో రాణిస్తున్న పలువురికి అవార్డ్స్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్రీ త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన్ మూర్తి మాట్లాడుతూ దాదాపు 11 సంవత్సరాలుగా ఈ అవార్డ్ గ్రహితలను లిస్ట్ చూసి ఆ ధృతంగా వారి వారి రంగంలో రాణిస్తున్న ఈ అవార్డ్స్ ఇస్తున్నామని అందులో సీనియర్ పాత్రికేయులు, కె. రాంచంద్ర మూర్తి చేతుల మీదుగా అందుకోవడం మీరు ఉన్నత శిఖరాల ను అది రోహించి నట్టు అని అన్నారు. అవార్డ్స్ అందుకున్న వారిలో అమృత శ్రీ వర్శిణి పౌండేషన్ వ్యవస్థాపకుడు డా. పెట్లు కొండల్‌రావు సీనియర్ రిపోర్టర్ (వెలుగు) రమణ రిపోర్టర్ (ఎన్ టి వి) రాధిక టి వి 9 పి జ్యోతి,టి క్రాంతి స్టూడెంట్, తదితరులు అవార్డ్స్ అందుకున్న వారిలోఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త
సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్పల్లిలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర సలహాదారి బేరి రామచంర్ యాదవ్ ల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం నూతన క్యాలెండర్ ని ఆల్ ఇండియా అఖిల భారత యాదవ మహా సభ జాతీయ కౌన్సిల్ మెంబర్( టి స్ జీ యం పి వి స్ )రాష్ట్ర అధ్యక్షులు సందనావేణి మహేంద్ర నాథ్ యాదవ్ మరియు ఓల్డ్ బోయిన్పల్లి 119 వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ గార్ల చేతుల మీదుగా నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంచాల రవీందర్ యాదవ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ కరీంనగర్ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు దాసర సత్య



నారాయణ యాదవ్ సాయన్న వనపర్తి జిల్లా జిల్లా నాయకులు భాష వేణి మల్లేష్ యాదవ్ అధ్యక్షులు మధు యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు కాలువ మల్లేష్ యాదవ్ లక్ష్మణ్ శంకర్ అనిల్ యాదవ్ లు పాల్గొన్నారు.

# వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలి: ఎస్సై వీరన్న

మద్దిరాల నీలగిరి వార్త జనవరి 29

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం లో వాహనదారులకు సూచనలు ఇచ్చిన ఎస్సై రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారం హైవే వద్ద అవగాహన కార్యక్రమం ఎస్సై ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహన దారులు తప్పనిసరిగా ధ్రువ ప్రతాలను డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు వాహనాలు నడిపేటప్పుడు తప్పక హెల్మెట్ ధరించాలని డ్రైవింగ్ లైసెన్స్ వాహనాల ధ్రువపత్రాలను దగ్గర ఉంచుకోవాలని అన్నారు వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ ఇన్సూరెన్స్ పత్రాలు వెంట తెచ్చుకోవాన్నారు



వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్లను చెల్లించాలని వాహనదారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వాహన చోదకులు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడాకారుడు రవీందర్ పాడేమోసిన ఎండి అజీజ్ ఖాన్ జిల్లా గ్రంథాలయ చైర్మన్



కూకట్ పల్లి జనవరి 28 నీలగిరి వార్త
నడిగూడ మండలం నర్లాపూర్ గ్రామంలో కబడ్డీ ప్లేయర్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ శనిగరపు రవీందర్ గారి అకాల మరణానికి వారి అంత్యక్రియలో పాల్గొని వారికి నివాళులర్పిస్తూ పాడే మోసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్ ఆయన మాట్లాడుతూ రవీందర్ సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు ఎంతో క్రమశిక్షణతో గేమ్స్ ఆడేవారు మరియు కాంగ్రెస్ పార్టీకి సీనియర్ లీడర్ గా తన సేవలు అందించడం జరిగింది వారి మరణం చాలా బాధాకరమని వారు అన్నారు.ఈ యండి. అజీజ్ ఖాన్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హన్మకొండ జిల్లా. యండి అబుల్లా ఖాన్ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ఆకుల సారంగపాని హన్మకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, పసుల రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు హన్మకొండ జిల్లా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని కబడ్డీ సీనియర్ ప్లేయర్స్ గోవింద సురేష్ గూడలి సదన్ కుమార్ దుప్పటి సదానందం ఏకు సుధాకర్ సర్పంచి సమ్మయ్య మరియు కబడ్డీ క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డి జిల్లాలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమం కొనసాగుతుంది. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, సైన్స్ అండ్ ఆర్ట్ కళాశాలలో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.

# జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు పాల్పడితే సహించేది లేదు

### కట్టడి చేయాలంటూ ప్రజాప్రతినిధులకు, పార్టీల నేతలకు విజ్ఞప్తి

### వినతి పత్రాలు అందించిన కూకట్పల్లి ప్రెస్ క్లబ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త
జర్నలిస్టుల పేరుతో భవన నిర్మాణదారుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్న పార్టీ నాయకులను కట్టడి చేయాలని పిఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించిన కూకట్పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్టులకు డబ్బులు ఇవ్వాలని భవన నిర్మాణ దారులను బెదిరిస్తూ కొందరు పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాళ్ల వల్ల సమాజంలో జర్నలిస్టుల పట్ల చులకన భావం ఏర్పడుతుందని అన్నారు. మున్సిపల్ అధికారులు, కాలనీల సంక్షేమ సంఘం నేతలు సైతం జర్నలిస్టుల పేరు చెప్పి ఇళ్ల నిర్మాణదారులను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇటు రాజకీయ నాయకులను, అటు అధికారులను కట్టడి చేయాల్సిన అవసరం ఎంతయినా ఉందని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

**జర్నలిస్టుల ముసుగులో ఎవరైనా వసూళ్లకు పాల్పడొద్దు : గాంధీ**



సామాన్యులను ఇబ్బంది పెట్టే విధంగా జర్నలిస్టుల పేరుతో వసూళ్లకు ఎవరు పాల్పడిన సహించేది. లేదని, ఎంతటి వారైన ఉపేక్షించే ప్రసక్తే లేదు అని , భవన నిర్మాణందారులను ఇబ్బందికి వసూళ్ళ పేరు తో భయభ్రాంతులకు గురి చేయవద్దు అని, జర్నలిస్టసంఘం మూకుమ్మడిగా అందరుకలిసి విజ్ఞప్తి చేయడం హర్షనీయమన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై,తగిన చర్యలు తీసుకుంటామని పి ఏ సి చైర్మన్ గాంధీ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు తొట్ల పరమేష్, ఆర్కే దయాసాగర్, మామిడాల రవీందర్ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎం ఏ కరీం, కార్యదర్శి రంజిత్ కుమార్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు మాణిక్య రెడ్డి, గంగరాజు, నవీన్ రెడ్డి, లక్ష్మణ్, సదా మహేష్, హరిబాబు, నజీర్, నాగరాజు, బంటు ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్, చంద్ర, పవన్, తిరుపతి, భాస్కర్, నర్సింగరావు, వెంకట్రావు, సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 28

మునగాల: మండలకేంద్రంలో స్థానికఅంబేద్కర్ విగ్రహంవద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, కు పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ మంగళవారం ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ ఆధ్వర్యంలో మాదిగల ఆరాధ్య దైవం అభినవ అంబేద్కర్, ఆరోగ్యశ్రీ ప్రధాత గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ %ు% ఎం.ఎస్.పి.జిల్లా,మండల నాయకులు పాల్గొని మాట్లాడుతూ, సామాజిక న్యాయపోరాటం యోధుడు మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ %ు% ఎం.ఎస్.పి. జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, వికలాంగులహక్కుల పోరాటసమితి జిల్లాఅధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను,మాజీమండల అధ్యక్షుడు లంజపల్లి శ్రీను, మొలుగూరి వెంకటేశ్వర్లు, ఆకుపాముల గ్రామశాఖఅధ్యక్షులు తాళ్లపాక వీరబాబు, రేపాల గ్రామశాఖ అధ్యక్షులు మేరిగ వెంకటేశ్వర్లు, కోదండరామపురం గ్రామశాఖ అధ్యక్షులు గుండెపంగు వీరబాబు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తాళ్లపాక బాబు, తాళ్లపాక అర్జున్,తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సమస్యలపై రాష్ట్ర మంత్రి పొంగులేటినీ కలిసిన సంఘం నేతలు

**ఫిబ్రవరి మొదటి వారంలో జరిగే ప్రమాణస్వీకారానికి ఆహ్వానం**

**నాయి బ్రాహ్మణులు వేలాదిగా తరలి రావాలి : నగర అధ్యక్షులు**

**యలమందల జగదీష్ నాయి పిలుపు**





ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోజనవరి 28:

ఏకగ్రీవంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, ఎంపీ రఘురాం రెడ్డి నీ హైదరాబాదు లో మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. ఫిబ్రవరి మొదటి వారంలో నగర కమిటీ ప్రమాణ స్వీకరానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తుమ్మల నాగేశ్వరరావు ,ఎంపి రఘు రామ్ రెడ్డీ లు హాజరవుతున్నారని తెలిపారు. ఖమ్మంలో నివాసం ఉ ంటున్న ప్రతి నాయి బ్రాహ్మణుడు,నగర కమిటీ ప్రమాణస్వీకారాన్ని ప్రతిష్ఠాత్మక తీసుకొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. మంత్రులను కలిసిన వారిలో నగర కమిటీ నాయకులు తదితరులు ఉన్నారు.

## సామాజిక ఉద్యమ నేత మంద కృష్ణ మాదిగకు పాలభిషేకం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నందు ఈరోజు మండల అధ్యక్షులు బొక్క వినేష్ మాదిగ, మహిళా మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని మాదిగ, ఆధ్వర్యంలో మన్యశ్రీ మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం చేయడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గాదె మాధవ రెడ్డి, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ని కులంతోను మతంతోనూ చూడకుండా ఆయన చేసిన పోరాటాలు 30 సంవత్సరాల సుదీర్ఘ నిబద్ధతతో ప్రజలకు సేవ చేయడమే కాకుండా దేశంలో తెలంగాణలో ఆరోగ్యశ్రీ పథకాలే కాకుండా ప్రజలకు ఉపయోగకరమైన మరెన్నో పథకాలు తెచ్చి పెట్టిన ఘనతను గుర్తించి పద్మశ్రీ అవార్డును ఇచ్చినందుకు మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నందుకు మాదిగ సమాజం గర్విస్తున్నందుకు మాకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంతగానో సంతోషిస్తున్నాము .మరియు దళిత సీనియర్ నాయకులు ముద్దా పిచ్చయ్య మాదిగ, చాట్ల రవి మాదిగ, మాజీ మండల అధ్యక్షుడు పొట్ట పింజర్ ప్రకాష్ మాదిగ, బొక్కా రాంబాబు మాదిగ, పింగిలి నాగరాజు మాదిగ, కనుక శ్రీనివాస్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ తేజస్నంద్ లాల్ పవర్

**ఫార్మసిస్టు పై చర్యలకు ఆదేశం ఉద్యోగులు తప్పక హెల్మెట్ ధరించాలి స్వీట్ బెల్టు పెట్టుకోవాలి**

మద్దిరాల నీలగిరి వార్త జనవరి 29

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మండల గ్రామస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్నంద్ లాల్ పవర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించారు రాబోయే ఎండాకాలంలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు సరఫరా అయ్యే విధంగా చూడాలన ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు పంచాయతీ సెక్రెటరీలకు ఆదేశించారు గ్రామాలలోని వాటర్ ట్యాంకులకు పైపులైన్లకు రిపేర్లు ఉన్న ఎడల నివేదిక అందించాలని తెలిపారు అంగన్వాడి సెంటర్లలో పోషక లోపం ఉన్న శ్యామ్ మామ్ పిల్లలను గుర్తించి వారి బరువును చాతిని కొలవాలని లోపం ఉన్నవారికి బాలామృతం ప్రోటీన్లు ఉన్న ఆహార పదార్థాలను ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు చెవుల తండా అంగన్వాడి బిల్డింగ్ మంజూరు అయిందని స్థల పరిశీల



చేయాల్సిందిగా తాసిల్దార్ కి తెలిపారు అంగన్వాడీలలో వసతుల కల్పనకు నిధులు మంజూరి చేసినట్లు కలెక్టర్ తెలిపారు పనులను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీవో నారాయణరెడ్డి కి కలెక్టర్ ఆదేశించారు ఎనర్జీ ఎస్ లో భాగంగా మహిళ భరోసా మంజూరు చేసిన పనులను గ్రౌండ్ చేసి త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు పంచాయతీరాజ్ ఏఈలు సిసి రోడ్లు నిర్మాణాల పనులు మార్చి 15వ తేదీలోగా ఎప్టీవోలు జనరేటర్ చేయాలన్నారు కమనీ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు మండలానికి రెండు మంజూరయ్యాయని పోలుమల్ల గ్రామాలలో స్థల పరిశీలన చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు రైతు వేదికల వద్ద వాడుకంలో లేని టాయిలెట్స్ రిపేరు చేయించాలన్నారు ఏం సి రిజిస్ట్రేషన్లు ఇచ్చిన లక్ష్యాలను గ్రామాల వారిగా డాక్టర్ అమూల్య ను అడిగి తెలుసుకున్నారు సాధారణ ప్రసవాలు సిజేరియన్ గురించి డాక్టర్ను అడిగి తెలుసుకున్నారు ప్రసవాలు ఎక్కువగా ప్రభుత్వ దావకానాలలో జరిగే విధంగా చూడాలని వీటిపై మహిళలకు అవగాహన పెంచాలని తెలిపారు పిహెచ్సి బిల్డింగ్ కొరకు స్థల పరిశీలన చేయాల్సిందిగా ఆదేశించారు మందుల వివరాల వాటి రిజిస్టర్ లో నమోదు చేస్తున్నారా లేదా కలెక్టర్ డాక్టర్ ను అడగగా స్టాక్ ఎంట్రీ నమోదు చేయడం లేదని తెలుపగా ఫార్మసిస్ట్ యాదగిరి పై కఠిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ శ్యామలకు కలెక్టర్ ఆదేశించారు మండల అధికారులు ఉద్యోగులు తప్పక హెల్మెట్ ధరించాలని ఉద్యోగ భద్రత తో పాటు కుటుంబ బాధ్యత కూడా నెరవేర్చాలని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు కూడా పెట్టుకోవాలని ఇది తప్పక పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ హార్టికల్చర్ అధికారి నాగయ్య ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి తాసిల్దార్ మాన్ సింగ్ మండల ఏ ఈ కళ్యాణ్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్ ఏవో అనీషా ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ రామకృష్ణ ఎంపీ ఓలు ఏపీవోలు మండల అధికారులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కార్యాలయంను సందర్శించిన ఎంఎల్సి ప్రొఫెసర్ కోదండరాం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఈరోజు ఉదయం పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యాలయమును ఎంఎల్సి ప్రొఫెసర్ కోదండరాం మరియు మొదటి తరం తెలంగాణ పోరాట యోధులు తిప్పన సిద్దులు సందర్శించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు ఈ ఇరువురి ని సాదరంగా ఆహ్వానం పలికి ప్రొఫెసర్ కోదండరామ్ కి పుష్పగుచ్ఛమిచ్చి పూలదండలతో శాలువాతో సత్కరించి కార్యాలయమునకు స్థలము ఇప్పించవలసినదిగా కోరి నిర్మాణమునకు కూడా ప్రభుత్వాన్ని మా సమస్యని తీసుకొని వెళ్లి భవన నిర్మాణము అయ్యేటట్లుగా చూడవలసినదిగా కోరుతూ ఒక మెమోరాండమును సమర్పించనైనది. అలాగే విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ని కూడా ఉచిత రీతిన పుష్పగుచ్ఛమిచ్చి పూలదండతో మరియు శాలువాతో సత్కరించారు. అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం మరియు సిద్ధులు మా కార్యాలయాన్ని సందర్శించటం చాలా ఆనందదాయకమన్నారు దాదాపు 850 మంది సభ్యత్వం కలిగిన అతి పెద్ద సంఘంగా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఉందని ఈ కార్యాలయంలో కూర్చొనుటకు మరియు సమావేశాలకు ఈ అద్దె భవనము సరిపోవటం లేదని దయతో మీరు మా విశ్రాంత ఉద్యోగులకు కూర్చొని మా సమస్యల పరిష్కారానికి మరియు మా సంఘం స్వచ్ఛంద సేవలను చేస్తుందని మా కార్యాలయంలో ప్రతినెల ఉచిత నేత్ర వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని. అలాగే శ్రీరామనవమి, ముక్కోటి తదితర భద్రాచలంలో జరిగే అనేక సేవా కార్యక్రమాలను చేపడుతుందని కావున మాకు ఒక కార్యాలయము నకు స్థలము కేటాయించి ప్రభుత్వం వారు చేపట్టాలని కోరుతూ ఈ ఇరువురి నాయకులకు మెమోరాండం సమర్పించనైనది.



కోదండరామ్ మాట్లాడుతూ ఈ కార్యాలయమును పరిశీలించానని కనీసం40 మంది కూడా కూర్చునుటకు ఇబ్బందిగా ఉన్నదని గ్రహించామని మీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి మీ సీనియర్ సిటిజన్స్ మరియు విశ్రాంత ఉద్యోగులు కూర్చునుటకు కార్యక్రమాలు చేయుటకు స్థలము చాలదని గ్రహించామని దీనిని వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి తప్పనిసరిగా స్త లకేటాయింపు చేయిస్తామని హామీ ఇచ్చారు. సిద్దులు మాట్లాడుతూ నేను కూడా మీ సంఘ సభ్యుడనేని నేను ఎప్పటికప్పుడు కోదండ రామ్ కి కలిసి విషయాలు తెలియజేసి కార్యాలయం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని సిద్ధులు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ సమితి పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, సంఘం సలహా దారు మాదిరెడ్డి రామ్మోహనరావు. ఉపాధ్యక్షుడు సుబ్బయ్య చౌదరి, ఎస్ రాజబాబు, మురళీకృష్ణ. ఐలయ్య విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. విష్ణు మొలకల బదరీనాథ్. రమణ రావు, రవన్న, నాగరాజు, బైరు నరసింహారావు, తోట నాగేశ్వరరావు, అక్కయ్య, రాంబాబు, పాల్గొన్నారు.

## పి. డి. ఎస్ యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 28

ఫిబ్రవరి 4,5 తేదీలలో భద్రాచలంలో జరిగే ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత పి డి ఎస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నూ జయప్రదం చేయాలని, ఖమ్మం నగరం లోని ఎస్. అర్ %ు%బి. జి. యన్ అర్, ఏ. యస్ .అర్ ,ఉమెన్స్ ,నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలు మరియు రిక్కాబజార్ స్కూల్ కేంద్రంలో పి. డీ. ఎస్ యు.రాష్ట్ర కౌన్సిల్‌కు సంబంధించిన వాల్ పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి. డి. ఎస్. యూ జిల్లా నాయుకులు వినయ్ ఖమ్మం టౌన్ కార్యదర్శి యశ్వంత్, ఎస్. అర్.%ు%బి. జి. యన్. అర్ కాలేజీ ఉపాధ్యక్షులు .నసీర్, ప్రధాన కార్యదర్శి సందీప్ టౌన్ కోశాధికారి సాదిక్, ప్రాణవ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజికించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయడం లేదని సత్యాన్ని రాష్ట్రంలో మేధావులు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు గుర్తించిన పరిస్థితి ఉన్నది. ఎందుకంటే రాష్ట్రంలో గురుకులాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే అత్యున్నత న్యాయస్థానమే మందలించే స్థితికి మన విద్యావ్యవస్థ దిగజారిపోయిన స్థితిని ముఖ్యమంత్రి గారు గుర్తించాలని ఆయన అన్నారు.సంవత్సరాల తరబడి స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల 7500 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సంవత్సరం గడిచిన చెల్లించకపోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పెనుమారంగా మా



రిందని వారు తెలిపారు.రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సర్లను నియమించలేని పరిస్థితి ఉందని,ఖాళీగా ఉన్న ప్రొఫెసర్,టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయడం వదిలేశారని విశ్వవిద్యాలయాలలో కనీసం సౌకర్యాలు లేకుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని గాలికి వదిలేసారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో దేశంలో అందరికి సమానమైన,నాణ్యమైన ఉచిత విద్య సాధించడానికి ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ కోసం ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధనకై పి డి యస్ యూ రాజీ లేని పోరాటాల నిర్వహిస్తుందని రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన ఒరవడితో ముందుకు సాగడానికి ప్రగతిశీల విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం ఈనెల 4,5 తేదీలలో భద్రాచలంలో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో భవిష్యత్తు ఉద్యమ రూపకల్పనలు చేసి విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో పి. డి. ఎస్. యూ టౌన్ మరియు కాలేజీ నాయకులు వెంకటేష్, ఉష, అశోక్, అనూష, కళ్యాణి, నిఖిల్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సౌండ్, లైటింగ్, సీటింగ్, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో ఆకర్షణీయంగా కళాక్షేత్రం ఆధునీకరణ**

**భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి ఆధునికీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి – 28

ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, నగరంలోని భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి కళాక్షేత్రంలో చేపట్టిన ఆధునికీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, కళలకు, కళాకారులకు పుట్టినిల్లు అయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరించి ఆకర్షణీయంగా తయారు చేయాలన్నారు. భక్త రామదాసు కళా క్షేత్రంలో ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారుచేయడం, కళాక్షేత్రంలో సైడ్ ఫ్యాన్ లను తొలగించి, ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో



వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని అన్నారు. కళాక్షేత్రంలో ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా లైటింగ్ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు. కళాక్షేత్రంలో చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని, కళాక్షేత్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పరిశీలన సందర్భంగా పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ మహేష్, అధికారులు, ఉన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్ అభిమానులకు కేంద్రమంత్రి బండి సంజయ్ క్షమాపణలు చెప్పాలి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ప్రజా గాయకుడు గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను గద్దర్ అభిమానుల క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ భద్రాచలం పట్టణంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్, కొంచెం వెంకటేష్, రామ్మూర్తి, పవన్ , ప్రణయ్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాచినేని భాను, యూత్ నాయకులు గాడి రాజేష్, ఆకుల రామకృష్ణ, ఏలూరి రాము, బండారు అజయ్, కాపుల నవీన్, వేముల అనిల్ కుమార్, రాహుల్, సాయి నాయక్, సాయి నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 50 డివిజన్ సమస్యలపై పరిష్కారానికై మేయర్‌కు విన్నపం

**సానుకూలంగా స్పందించిన మేయర్**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 28:

ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధి 50 డివిజన్ లో పలు ప్రాంతంలో పేరుకుపోయిన నీటి,డ్రైనేజ్ , విద్యుత్ సమస్యలపై నగర మేయర్ పూనుకోల్లు నీరజాకు డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ నేతృత్వంలో ఆ ప్రాంత ప్రజలు వినతిపత్రం అందజేశారు. వేసవి కాలం సమీపిస్తున్న సమయంలో నీటి ఎద్దడి నీ పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గత కొంత కాలంగా ప్రాంతంలో పేరుకుపోయిన డ్రైనేజీ మరియు విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన నగర మేయర్ పి.నీరజ సంబంధిత అధికారులతో మాట్లాడి,తక్షణమే నీటి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. వేసవి లో ప్రజలు ఎటువంటి నీటి సమస్యతో బాధపడకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ ప్రాంత కాంగ్రెస్ నాయకులు బత్తుల తిరుమలరావు, గంట భీమయ్య, హుస్సేన్, మంగీలాల్ తదితరులు ఉన్నారు.

## అగ్రికల్చర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



మంగళవారం వరంగల్ అరేపల్లి దగ్గర ఉన్న అగ్రికల్చర్ కాలేజీ నందు జాతీయ రోడ్ భద్రతా వారోత్సవాలు ల సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె. రామకృష్ణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వరంగల్ ట్రాఫిక్ పాల్గొని రోడ్ భద్రత నియమాలను ఎలా పాటించాలి, రోడ్ పై వెళ్ళేటప్పుడు అందరూ హెల్మెట్ ధరించాలి, కార్ లో వెళితే సీట్ బెల్ట్ తప్పక ధరించాలి, మద్యం త్రాగి వాహనాలు నడపవద్దు, ప్రతి ఒక్కరూ లైసెన్స్ తీసుకోవాలి, బండి పేపర్స్ కరెక్టు గా ఉంచుకోవాలి, రోడ్ పై ప్రయాణం చేసేటప్పుడు నెమ్మదిగా వెళ్ళాలి, అతి వేగంగా నడిపి ప్రాణాల మీదికి తెచ్చుకోవడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపవద్దు, మీరు మీ బంధువులకు ఈ రోడ్ భద్రతా నియమాల గురించి వారికి చెప్పి, వారికీ అవగాహన కల్పించాలని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాలేజ్ అసోసియేట్ డీన్ %ణతీ. వీ%. బలరాం , %ణతీ%. వెంకట్ రెడ్డి, ప్రొఫెసర్ , కాలేజీ విద్యార్థులు సుమారు300 మంది పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల చేత ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, అతివేగాన్ని నివారించి సరియైన మార్గంలో నడుపుతామని, మా బంధువులతో కూడా చెపిస్తాం అని ప్రతిజ్ఞ చేపించనైనది.

## బత్తుల పరమేశ్వర్ స్మారకార్థం విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మానవసేవే మాధవసేవ అనే నానుడిని నిజం చేస్తూ స్వర్గీయ బత్తుల పరమేశ్వర్ సంస్మరణార్థం ఎంపీయుపిఎస్ అన్నారం పాఠశాలలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు బహుమతులను ప్రధానోత్సవం చేశారు. బత్తుల పరమేశ్వర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు వరంగల్ నివాసి ఎన్నారై బత్తుల శరత్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల శ్రీధర్ విజ్ఞప్తి మేరకు బహుమతులు పాఠశాల విద్యార్థులకు అందజేయడం జరిగింది ప్రధానోపాధ్యాయులు బి శ్రీధర్ జాతీయ పతాక ఆవిష్కరణ గావించి తదనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా చాలా పెద్దదని రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాల ఆధారంగా పరిపాలన సాగుతున్నదని అదే మన భారతదేశాన్ని బలమైన ప్రజాస్వామ్య దేశం గా నిలబెట్టిందని, అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులకు శరత్ కుమార్ బహుమతులు అందజేయడం పట్ల గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు అందరు కొనియాడారు. సమావేశంలో ఏఏపిసి చైర్మన్ నీలమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ, భద్రయ్య, సోనీ, దీపిక, రత్న కుమారి సత్యనారాయణ, రిటైర్డ్ హెచ్ఎం రవీందర్ గ్రామ పెద్దలు వీరభద్రం, వెంకటేశ్వర్లు, వాసు , మహేందర్ యువ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఆజం జాహి మిల్ కార్మిక భవనం కూల్చివేత నిరసిస్తూ ధర్నా




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మంగళవారం ఆజా%శీ%జహి మిల్ కార్మిక భవన్ కూర్చువేతపైన నిరసిస్తూ ఆజంజహి మిల్లు కార్మికులు కాసం పుల్లయను అరెస్టు చేయాలని కోరుతూ అలానే దానికి సహకరించిన వ్యక్తులను అరస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ చౌరస్తాలో ధర్నా నిర్వహించడం జరిగినది ఈ ధర్నాలో ఉద్దేశించి ఏఐటిసియు ఐఎఫ్టియు సీటిఓ ఇతర ప్రజా సంఘాల వాళ్ళు మద్దతు తెలియజేయడం జరిగినది వీరు మాట్లాడుతూ కాసం పుల్లయ్య ఓం నమశ్శివాయ ఆఫీస్ ను పై దౌర్జన్యంగా కూల్చివేసి ఆఫీసులో ఉన్న వస్తువులను బీరువాలను బెంచ్ లను యూనియన్ కు సంబంధించిన పత్రాలను ఆర్థిక సంబంధించిన డాక్యుమెంట్స్ లను ఎత్తుకెళ్లడం జరిగినది దీనిపై వరంగల్ చౌరస్తాలో ధర్నా చేశాము వీరిని అరెస్టు చేయాలని అలానే ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలు ఈ కార్మికులకు మద్దతుగా తెలియజేయాలని డిమాండ్ చేయడం జరిగినది .ఈ ధర్నాకు ఇనుముల శ్రీను యూనియన్ అధ్యక్షులు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్యకృష్ణ కాశీం నర్రా ప్రతాప్ ఉన్న అప్పారావు మొదలగు కార్మిక సంఘాల నాయకులు హాజరై ప్రసంగించారు.

## వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు వడివడిగా అడుగులు.

**నియోజకవర్గం లోని పలు డివిజన్ లలో రూ 1.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.**

**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.**



వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

రాష్ట్రంలో హైద్రాబాద్ తరువాత అంతటి ప్రాధాన్యం ఉన్న వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండ సురేఖ తెలిపారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజక వర్గ బల్దియా పరిధిలోని 12, 21, 24, 32, 41 వ డివిజన్లలో కోటి 50 లక్షల రూపాయల బల్దియా సాధారణ నిధులతో సి సి రోడ్ లు డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని వాకడే, అదనపు కలెక్టర్ సంధ్య రాణి కార్పొరేటర్లు కావేటి కవిత, ముహమ్మద్ ఫురా□న్, పోశాల పద్మ, పల్లం పద్మ, రామా తేజేశ్వి శిరీష్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, బల్దియా ఈ ఈ శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్ ,డి ఈ రాజ్ కుమార్ ఏ ఈ హరికుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో తెలంగాణ రూపురేఖలు మార్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రణాళికలు రూపొందించి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకుఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిధుల వరద కురిపించారని మంత్రి శ్రీమతి కొండ సురేఖ తెలిపారు. ఒక వైపు మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడంతో పాటు మరోవైపు ప్రజల చిరకాల స్వప్నమైన భూగర్భ మురుగు కాలువల వ్యవస్థను సహకారం చేసేందుకు సర్వే చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోపే మొదటి విడతలో కొన్ని సంక్షేమ ఫలాలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీ పై సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ చికిత్స పరిమితిని 10 లక్షల వరకు పెంచడం తదితర పథకాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. రెండో విడతలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెల్ల రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టి ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఈనెల 26వ తేదీన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగిందన్నారు. అర్హులైన నిరుపేదలకు దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలను అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.అనంతరం శాఖరాశి కుంట నుండి కీర్తి బార్ వరకు గల నాలను పరిశీలించి నాల కు ఆనుకొని ఉన్న స్థలం ఆక్రమణకు గురికాకుండా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే నిర్వహించాలని, బల్దియా అధికారులను నాలను శుభ్రం చేయాలని మంత్రి ఆదేశించారు.

## లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమానికి 10 డప్పుల వితరణ



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఫిబ్రవరి 7వ తారీకు జరిగే లక్ష డప్పులు వేల గొంతుకుల విజయవంతం చేయటంలో భాగంగా ఖమ్మం పాటి ప్రసాద్, రాజశేఖర్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా ఎమ్మార్పీఎస్ భద్రాచలం మండల కమిటీకి 10 డబ్బులు వితరణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొక్క వినేష్, మాదిగ మహిళ మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని మాట్లాడుతూ ఫిబ్రవరి 7వ తారీఖున జరిగే మాదిగల జాతర లక్ష డప్పులు వేల గొంతుకుల కార్యక్రమానికి ఖమ్మం పాటి ప్రసాద్, రాజశేఖర్ సోదరులు ఎమ్మార్పీఎస్ భద్రాచలం మండల కమిటీకి 10 డప్పులు వితరణ ఇచ్చి మాకు మరింత ఉత్సాహాన్ని కలిగించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

మాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న సీనియర్ దళిత, మాదిగ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత, మాదిగ నాయకులు గురజాల వెంకటేశ్వర్లు, చాట్ల రవికుమార్, ముద్ద పిచ్చయ్య, అవులూరి సత్యనారాయణ,ఎం ఈ ఎఫ్ నాయకులు భీమపాక పెదరాజు, గద్దల నరసింహారావు, ఇసంపల్లి ముత్యం, బొక్క రాంబాబు, కనుక శ్రీనివాస్, తెల్లం సమ్మక్క, తిప్పనపల్లి సమత, కారుమంచి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరి బిడ్డలు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



**టీజేఎస్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

గిరి బిడ్డలు చక్కగా చదువుకొని, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం ఆకాంక్షించారు. మంగళవారం భద్రాచలం విచ్చేసిన ఆయన గిరిజన బీఈడీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మమేకమై మాట్లాడుతూ దేశంలోనే ఏకైక గిరిజన బీఈడీ కళాశాల భద్రాచలం లో ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చదువు యొక్క ప్రాముఖ్యతను ఆయన విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న మన దేశానికి చెందిన సుమారు 7 లక్షల మందిని వెనక్కి పంపించేందుకు అమెరికా ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. తక్కువ జీతంతో పని చేస్తున్న మన వారిని వెనక్కి పంపి అక్కడ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఆ ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకుందన్నారు. చదువుతూనే మన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, చదువుతూనే సంఘంలో గౌరవం పెరుగుతుంది అన్నారు. మీరు మీ గ్రామాలకు వెళ్లినప్పుడు ఖాళీ సమయంలో చుట్టుపక్కల ఉన్న విద్యార్థులకు చదువు నేర్పాలని కోరారు. అనంతరం విద్యార్థులు కళాశాలలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన వెంటనే వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీరు నాయక్, ఉపాధ్యాయులు నవీన్, కిషోర్, బోధ నేతర సిబ్బంది, తెలంగాణ జన సమితి నాయకులు తిప్పన సిద్ధులు, రేపాక రామారావు గుప్తా, పూణేం ప్రదీప్ కుమార్, బి దేవదానం, ఎం నాగిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, నబి సాహెబ్ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఏరియా ఆసుపత్రికి మోక్షం ఎప్పుడు....?




**జాతీయ మానవ హక్కుల సంఘం**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలంలో పరిసర ప్రాంతాల్లో ఎక్కడలేనటువంటి 200 పడకల సామర్థ్యం కలిగిన ఏరియా ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేకపోవడం చాలా బాధాకరం. అలాగే భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చాలా నెలలుగా సిబ్బంది కొరత కూడా ఉంది. అలాగే స్కానింగ్ మరియు ఎక్స్ రే లాంటి సదుపాయాలు పూర్తిస్థాయిలో అందరికీ అందకపోవడం. కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, ఆంకాలజీ డాక్టర్లు మరియు టెక్నీషియన్లు కూడా పూర్తిస్థాయిలో లేరు. స్థానిక ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో, డి ఎం హెచ్ ఓ మరియు హెల్త్ డైరెక్టర్లు విడతల వారీగా ఏరియా ఆసుపత్రిని సందర్శిస్తూనే ఉన్నారు. కానీ ఇప్పటికీ ఏరియా ఆసుపత్రిలోని అన్ని వైద్య సదుపాయాలకి కావాల్సినంత సిబ్బంది ని అమర్చలేకపోతున్నారు. అలాగే నాలుగు రాష్ట్రాల సరిహద్దు అయినటువంటి భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో అనునిత్యం రద్దీతో ఉంటుంది ఇటువంటి చోట పరిశుభ్రత అనేది చాలా ముఖ్యమైన విషయం. కానీ ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బంది పూర్తిస్థాయిలో పనిచేయకపోవడం సిబ్బంది కొరత ఉండటం వలన శుభ్రత అనేది కొన్ని వార్డులకు మాత్రమే ఉంటుంది. ఇదిలా ఉంటే ఆసుపత్రిలోని సిబ్బంది కూడా చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారని గర్భిణీ స్త్రీ తాలూకు వ్యక్తులు కూడా చెప్తున్నారు. కొంతమంది కాంట్రాక్టు ఉద్యోగులు బయోమెట్రిక్ వేసి వెళ్ళిపోతున్నారు అని, అలాగే ఆసుపత్రిలో సీసీ కెమెరా పర్యవేక్షణ లోపం కూడా ఉందని దీనివలన ఆసుపత్రిలో అభద్రతాభావం పెరిగింది అలాగే రాత్రిపూట కొన్ని అసాంఘిక కార్యకలాపాలకు కూడా భద్రాచలం ఏరియా ఆసుపత్రి అడ్డగా మారింది. ఇదిలా ఉంటే ఆసుపత్రిలో ప్రస్తుతం పని చేసే డాక్టర్లకు వారి సొంత ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. దీనివలన వారు పూర్తిస్థాయిలో ఏరియా ఆసుపత్రి మీద దృష్టి పెట్టడం లేదు. ఆసుపత్రి పగ్గాలు అంతా ఒక ప్రైవేటు ఆసుపత్రి యజమాని చేతుల పెట్టడం వలన ప్రభుత్వ ఆసుపత్రి యొక్క విలువ తగ్గుతుందని అలాగే నాణ్యమైన వైద్యం ప్రైవేటు ఆసుపత్రిలో చేసినట్టు భద్రాచలం ఆసుపత్రిలో ఎందుకు చేయలేకపోతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కి ఒక ఆసుపత్రి ఉంది ఒక ఆసుపత్రి ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు అనేది ఒక డాక్టర్ గా ఆయనకు తెలుసు.. ఈ సమస్యకు వెనువెంటనే పరిష్కరణ చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి, జిల్లా మెడికల్ సంబంధిత అధికారులకు అలాగే తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి జాతీయ మానవ హక్కుల సంఘం విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి, గుగులోత్ బాబు, పోడుతూరి ప్రేమ్ సాయి మరియు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు నక్క సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## త్రిష అంటేనే విజయం..!

**- పేరుకు తగ్గట్టే ఆటలో రాణింపు**

**- అండర్ -19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీల్లో రాణిస్తున్న గొంగడి త్రిషకు మంత్రి పొంగులేటి అభినందన**

**- ప్రపంచం గర్వించస్థాయికి ఎదగాలని ఆకాంక్ష**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 28 : త్రిష అంటేనే అచ్చమైన తెలుగులో విజయమని అర్థమని ఆ పేరుకు తగ్గట్టే అంతర్జాతీయ మహిళా క్రికెట్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష రాణిస్తోందని తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీలకు ఎంపికై తొలి మ్యాచ్ లోనే అద్భుతమైన ప్రదర్శన చేసిందని పేర్కొన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా భారతదేశానికి కూడా గర్వకారణమని తెలిపారు. అటు బ్యాటింగ్ ఇటు బౌలింగ్ లోనూ రాణించి ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచిందని కొనియాదారు. ఇంకా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రధాన మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక అవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## ప్రమాదపు అంచులలో దుమ్ముగూడెం మండలం తూరుబాక కల్వర్టు...



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం – చర్ల వెళ్లే రోడ్డు మార్గం మధ్యలో ప్రధాన రహదారి కల్వర్టు తూరుబాక లో ప్రమాదానికి గురైంది.గోదావరి ప్రభావం వలన ఒక ప్రక్క మొత్తం తూరుబాకలో కల్వర్టు కూలిపోయింది.. ఆ కల్వర్టు పూర్తిగా ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి? అధికారులు నామమాత్రపు చర్యలుగా ఆ ప్రక్కన రోడ్డు వేశారు, దానిపై వెళ్దామంటే విపరీతమైన దుమ్ము ధూళీ లెగడంతో ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు.రోడ్లు మరియు పంచాయతీ శాఖ అధికారులు మూడు నాలుగు ముచ్చటగా అక్కడ బోర్డులు ఏర్పాటుచేసి, కొన్ని రోజులు సిబ్బందిని పెట్టారు, కానీ ఇప్పుడు దాని పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంది.ఆ బోర్డులు లేవు, సంబంధిత అధికారులు చర్యలు శూన్యం, రాత్రి పగలు అని తేడా లేకుండా లారీలు, ఇంకా పెద్ద వెహికల్స్ ఆ కూలిన రోడ్డుపైనే తిరుగుతున్నాయి.. ప్రమాదం ఎప్పుడు జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంది .ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామం కల్వర్టు వద్ద సరైన చర్యలు తీసుకోకపోతే ఎప్పుడైనా పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది ? ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందిస్తే బాగుంటుందని పలువురు కోరుకుంటున్నారు...

## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

**లయన్స్ క్లబ్ యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు**



ఖమ్మం, నీలగిరి వార్త జనవరి 28:

ఖమ్మం లయన్స్ క్లబ్, సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో, స్థానిక ఐఎంఏ హాల్ నందు మంగళవారం ఉచిత కాన్సర్ వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 75 మంది రోగులకు ఉచిత రక్త పరీక్షలు, క్లినికల్ స్క్రీనింగ్, 12 మంది మహిళలకు సర్వకల్ ప్యాప్ స్మెయర్ పరీక్షలు చేశారు. ఖమ్మం పట్టణం, పరిసర ప్రాంత ప్రజలు ఈ శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద వర్గాలను ప్రజలకు తమ వంతుగా పది రకాల సేవలు అందిస్తున్నామన్నారు. హైదరాబాద్ యశోద హాస్పిటల్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్ లయన్ డీపీసీ రావు. లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వరావు దుర్గానాగేశ్వరావు జనార్ధనరావు, కృష్ణమూర్తి, అలీం , యశోద హాస్పిటల్ కాన్సట్ స్పెషలిస్టు డాక్టర్ స్రవంతి రెడ్డి, మహేష్ డాక్టర్ బెజగం, డాక్టర్ సోని, మేనేజర్ శేఖర్, స్టాఫ్ నర్సస్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లాభదాయక ఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేయాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మంనీలగిరి వార్తా బ్యూరో , జనవరి – 28:

ఖమ్మం జిల్లాలో లాభదాయక ఆయిల్ పామ్ పంటను అధిక సంఖ్యలో రైతులు సాగు చేయాలని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో ఆలస్యం రామారావు పండిస్తున్న ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు.

ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎలా ఉంది, ఆయిల్ పామ్ పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంట వేసేందుకు ప్రభుత్వం మొక్కల సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయ కల్పనకు సబ్సిడీ, మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర్ పంట పెట్టుబడులకు కొంత సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులు బాగు పడతారని, 4 సంవత్సరాల నుంచి ఆయిల్ పామ్ పంట వల్ల ఆదాయం రావడం ప్రారంభమవుతుందని, 7వ సంవత్సరం నుంచి పూర్తిస్థాయి పంట వస్తుందని, రైతులకు అద్భుతంగా ఆదాయం లభిస్తుందని, పరిసరాలలోని ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని చెరువుల వద్ద శిఖం భూములు ఆక్రమణలకు గురయ్యాయని రైతులు ఫిర్యాదు చేయగా, విచారణ చేసి చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ద్వారా ఆయిల్ పామ్ పంట వెయ్యి ఎకరాలలో క్లస్టర్ ఉంటే రైతులకు లాభం అయ్యే విధంగా లేబర్ సరఫరా చర్యలు చేపడతామని అన్నారు. గ్రామంలో అర ఎకరం వరకు లీజ్ కు ఇస్తామని నెల రోజుల వ్యవధిలో క్లస్టర్ హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి అత్యాధునిక వ్యవసాయ పరికరాలు రైతులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు సరఫరా చేసే ప్రతి ఆయిల్ పామ్ మొక్కకు జియో ట్యాగింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సాదా బైనామా దరఖాస్తులకు ప్రభుత్వం నుంచి వచ్చే పరిష్కారం మేరకు జిల్లాలో చర్యలు చేపడతామని అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట ఉద్యానవన శాఖ అధికారి జి నగేష్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ విల్సన్, గోద్రెజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్ మేనేజర్ ఏ. రామకృష్ణ, టి.ఎస్.ఎం.ఐ.పీ నాగమణి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.